నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త

తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY








సంపుటి : 13 సంచిక : 74 రంగారెడ్డి | శనివారం 11 జులై 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 11-07-2026 | Saturday | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy- Siddipet-Medchal-Jagityal-Vemulawada


# భద్రాద్రి రాముడిపై ఆన..

## 2029లో 117 సీట్లతో మళ్లీ మనదే పీఠం!

## 'రైతు ఆశీర్వాద సభ'లో సీఎం రేవంత్ రెడ్డి



**నిర్భయవార్త ప్రతినిధి : ఖమ్మం:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో మరోసారి రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. శుక్రవారం చింతకాని మండలం జగన్నాథపురంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'రైతు ఆశీర్వాద సభ'కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేదిక నుంచి వానాకాలం సీజన్కు సంబంధించిన రైతు భరోసా తుది విడత నిధులు రూ.1009 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ నిధుల విడుదలతో ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం రూ.8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లయింది. ఇప్పటిదాకా 74 లక్షల మంది రైతులకు చెందిన 1.45 కోట్ల ఎకరాల భూములకు విజయవంతంగా పెట్టుబడి సాయం అందించామని సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు.

**నా రాజకీయ ఎదుగుదలకు ఖమ్మమే గుండెకాయ..**

సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. "నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం జిల్లా ఒక గుండెకాయలాగా నిలిచింది. (మిగతా 3లో..)

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**నిర్భయవార్త ప్రతినిధి : ఖమ్మం:**

పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేందుకు పని చేస్తున్నామన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాలో శుక్రవారం జరిగిన రైతు ఆశీర్వాద సభలో మాట్లాడిన మంత్రి.. తొలి రెండేళ్లలో సుమారు 71 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, (మిగతా 3లో..)






# ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ పత్రాలపై సీఈవో క్లారిటీ

(మిగతా 3లో..)

# డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్..

## వడ్డీ లేని రుణాలపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన




**నిర్భయవార్త ప్రతినిధి : ఖమ్మం:**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి మెగా రైతు మేళాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ధాన్యం, మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ద్వారా రైతులను అన్ని విధాలా ఆదుకున్నామని తెలిపారు. మాటలతో కాదు.. చేతలతో రైతు సంక్షేమాన్ని నిరూపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, రైతుల సంక్షేమానికి శాశ్వత పరిష్కారాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, ఆ వెన్నెముకను మరింత బలోపేతం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. 'మహిళల్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు (మిగతా 3లో..)

# కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌లో బంధించాం..



(మిగతా 3లో..)

# కాంగ్రెస్‌పై రెచ్చిపోయిన బండి సంజయ్

**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:**




హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలు, హైడ్రా కూల్చివేతల వ్యవహారంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన విద్యాసంస్థల ఆక్రమణల అంశాన్ని ప్రస్తావిస్తూ శుక్రవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించే ప్రయత్నం చేస్తోంది. హైడ్రా పేరుతో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే ప్రభుత్వం.. అందరికీ స్పష్టంగా కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు చూడలేకపోతోంది?" అని బండి సంజయ్ ప్రశ్నించారు.

(మిగతా 3లో..)

నిర్భయవార్త
సంపాదకీయం
శనివారం 11 జులై 2026

# అమెరికా అమానుషం

కాల్పుల విరమణతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తున్న వేళ, అమెరికా మరోసారి ఇరాన్‌పై వైమానిక దాడులకు దిగడం అత్యంత అమానుషం, గర్హనీయం. శాంతి వైపు వేసిన అడుగును మళ్లీ యుద్ధం వైపు, ఉద్రిక్తతల వైపూ లాగిన దుర్మార్గ, దురహంకార చర్య ఇది. ఇరాన్ ప్రజలు తమ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీకి అంతిమ వీడ్కోలు పలుకుతున్న విషాద వాతావరణంలో అమెరికా దాడులకు పాల్పడడం కనీస మానవీయ స్పృహ, దౌత్య సంయమనం లేని నీచానికి నిదర్శనం. యుద్ధాలకు కూడా కొన్ని నైతిక హద్దులుంటాయి. మరణం, దుఃఖం, అంతిమ సంస్కారాల సందర్భాల్లో సంయమనం పాటించడం నాగరిక ప్రపంచం ఆశించే కనీస ప్రమాణం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాటన్నిటినీ తోసిరాజని టర్కీ పర్యటనలో ఉంటూనే బెదిరింపులకు, దాడులకు బరితెగించడం హద్దుల్లేని అహంభావానికి, అమానుషానికి నిదర్శనం. ఇరాన్ నాయకత్వాన్ని ఉద్దేశించి 'నీచులు', 'ఉన్మాదులు', 'ఉగ్రవాదులు' అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అక్షరాలా ఆ వదరుబోతుకే వర్తిస్తాయి. ఒకపక్క చర్చలు జరుగుతుండగానే ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా క్షిపణుల వర్షం కురిపించి ఆ దేశం సుప్రీం నాయకుడు ఖమేనీని, ఇంకొంతమంది ముఖ్య నాయకులను పొట్టనపెట్టుకుంది. నాయకత్వాన్ని నిర్మూలించి, అస్తవ్యస్త, అస్థిర పరిస్థితులు కల్పించి, ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని భావించింది. అది సాధ్యమయ్యే పని కాదని, ఇరాన్ చేత అనేకమార్లు చావుదెబ్బలు తిన్నాక కానీ దానికి అర్థం కాలేదు. ఈ యుద్ధంతో ఏం సాధించారని అమెరికా ఇంటా, బయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. చర్చల్లో ఇరాన్‌ను లొంగదీసుకోవాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఒప్పందం కుదిరాక కూడా ట్రంప్ అడ్డూ అదుపూ లేకుండా ఆధిపత్య వ్యాఖ్యలు కొనసాగిస్తూనే ఉండడం శాంతి ప్రక్రియకు ఎప్పటికప్పుడు విఘాతం ఏర్పడింది. హోర్ముజ్‌ను స్వాధీనం చేసుకుంటామని బీరాలు పలికితే, అది మీ ఆటస్థలం కాదంటూ ఇరాన్ గట్టిగానే హెచ్చరించింది. పెడబుద్ధి మారని అమెరికా ఉన్నఫళాన శాంతి ఒప్పందానికి తూట్లు పొడిచి, ఇరాన్‌పై దాడులకు తెగించింది. ఇంకా దాడులు కొనసాగిస్తామని నిస్సిగ్గుగా ప్రకటించింది. ఇరాన్ కూడా తాము తగిన సమాధానం చెబుతామని హెచ్చరించింది. భౌగోళికంగానో, భౌతిక నష్టంగానో చూస్తే అమెరికా కిరాతక దాడి ఇరాన్‌కే పరిమితం కావొచ్చు. వాస్తవానికి ఇది వాషింగ్టన్ ప్రపంచ ప్రజల మీద చేస్తున్న దాడి. ట్రంప్ యుద్ధోన్మాదం పర్యవసానాన్ని పలు దేశాల ఆర్థిక వ్యవస్థలు, ప్రజలు చవిచూడాల్సి వస్తోంది. ఈ ప్రభావం భారత్‌పై మరింత తీవ్రంగా ఉంటుంది. దేశానికి అవసరమైన ముడి చమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి అవుతోంది. ఉద్రిక్తతల వల్ల ముడి చమురు ధర పెరిగిన ప్రతిసారీ దేశ విదేశీ మారక నిల్వలపై, దిగుమతి బిల్లుపై, ద్రవ్యోల్బణంపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. ఇప్పటికే పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగి సామాన్యజనం విలవిల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్టాక్ మార్కెట్లు అతలాకుతలమవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల మదుపుదారుల సంపద ఆవిరైపోతోంది. బియ్యం, ఔషధాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, వస్త్రాలు, రసాయనాలు, మాంస ఉత్పత్తుల ఎగుమతులపైనా మళ్లీ ప్రభావం పడుతుంది. ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ప్రపంచ జీవనం మరింత కష్టతరమవుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం, ఆధిపత్య ధోరణి ప్రపంచానికి ఎంత ప్రమాదకరమో వర్తమాన చరిత్ర పదేపదే గుర్తు చేస్తోంది. అందుకనే భారత్ ఈ విషయమై నోరు విప్పి ట్రంప్ విధానాలను ఖండించాలి. దుర్మార్గ దాడులు, దుష్ట పన్నాగాలు ప్రపంచ శాంతికి, పౌరుల జీవనానికి భంగకరమన్న విషయాన్ని గొంతెత్తి చెప్పాలి. ఇరాన్‌లోని ఆర్థిక వనరుల మీద, చమురు వ్యాపారాల మీద పెత్తనం చెలాయించాలన్న అమెరికా దుష్ట పన్నాగం ఫలించేది కాదని ఈ నాలుగు నెలల యుద్ధానుభవం స్పష్టం చేసింది. వాస్తవానికి ఇరాన్‌పై దాడి, అనంతర పరిణామాలు అమెరికాకు పెద్ద గుణపాఠం. ఆ అనుభవం నుంచి అది బుద్ధి తెచ్చుకోవాలి. తన ఆధిపత్య రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. ప్రపంచానికి తానే పెద్దన్న, తానే తీర్పరి అనే భావనను విడిచిపెట్టాలి. సార్వభౌమ దేశాల గౌరవాన్ని, అంతర్జాతీయ చట్టాలను, బహుళపాక్షిక దౌత్యాన్ని గౌరవించాలి. యుద్ధాలు ఎప్పుడూ విజేతలను సృష్టించవు; కొత్త బాధితులను మాత్రమే సృష్టిస్తాయి. ప్రపంచానికి ఇప్పుడు కావలసింది శక్తి ప్రదర్శన కాదు, శాంతి ప్రదర్శన.

# శ్రీరామ విలాపం (హరికథ)

"శారదా వారాహీ తాండవ పావన జీవ నదీజల పునీతులారా!


నాయనలారా! " ( ఆలాపన )" భక్తులారా! మీరు శ్రీరామ జననం విన్నారు ..శ్రీ సీతారామ కళ్యాణం.. శ్రీరామ విజయం, శ్రీరామ పట్టాభిషేకం వంటి హరికథలెన్నో .. వినే ఉంటారు. ఇవాళ నేను చెప్పబోయే సత్కథ ..శ్రీరామ విలాపం. ఇది నా భాగవతార్ జీవితంలో ముందెక్కడా చెప్పని కథ. రామభక్త సమాజానికి ప్రస్తుతం తక్షణావసరమని చెప్పడానికి సాహసిస్తున్నాను. ( గొంతు సర్దుకున్నారు). పక్కనే శృతి పెట్టె లాగుతున్న శిష్యుడు ..ఒక చేత్తో మరచెంబు, మరో చేత్తో రాగి ఫ్లాస్క్ పట్టుకొని లేచాడు. చిన్నగా, నవ్వుతూ వారిస్తూ.." శ్రీమద్రమారమణ గోవిందో హరి "– శ్రోతలు గొంతు కలిపారు. శృతి ప్రారంభం!" భక్తులారా!" ( ఆలాపన )మీ అందరికీ తెలుసు .. కొన్నేళ్ళ క్రితం శ్రీరామ కర సేవకులవారు, బజరంగ దళముల వారు వృద్ధ నాయకులు, సాధ్వీమణులు పరమ రామోన్మత్తులై విధ్వంసకాండను విశేష స్వర భాస్వరాలతో ఉత్తేజపరచుచుండగా, తురుష్కులు నిర్మించిన మసీదును కూలద్రోసిన ఘట్టము.. ( ఇంకా ఏదో వర్ణించబోతుండగా)" అయ్యవారూ! తమరు పండితులు.. కసింకోటలో కథ చెప్పడానికి వచ్చిన విషయం మర్చిపోవడం తగునా? "-- ఒక ముస్లిం వృద్ధుడు లేచి, సున్నితంగా అభ్యంతరం తెలిపారు. అతని గొంతులో, లవ, కుశ జమిలి గానంలో ధ్వనించినట్టు, ఆవేదన.. ఆగ్రహం ధ్వనించాయి. కసింకోట సిద్ధాంతి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన ఆహ్వానాలు అందుకుని పరిసర గ్రామాల్లోని నాయిళ్లు, పాత్రులు వంటి పెద్దలు వచ్చారు. వారికి ప్రత్యేక షామియానా, కుర్చీలు ఏర్పాటు చేశారు సిద్ధాంతి. ముస్లిం వృద్ధుడి అభ్యంతరానికి సిద్ధాంతి మనసు కూడా చివుక్కుమంది. అయితే, భాగవతార్ సమయస్ఫూర్తి, చతురత గలవారు. చిన్నగా నవ్వి --"సలాము లేకుం బాబా! మహాకవి శ్రీశ్రీ వంటి వారు కవిత్వంలో ప్రయోగ ప్రేమికులు. అనుకోకుండా, ఒక చోట కసాయిబు అన్నారు. దానికి మీలాగే ఖాదర్ మొహియుద్దీన్ వంటి కవి పుట్టుమచ్చను చేసేశారు. నాలాంటి చిన్నవాడు చిన్న తప్పు చేయడం సహజం. తమ వంటి పెద్దవారు సర్దుకుపోవాలి మరి!"--నవ్వుతూ" శ్రీమద్రమారమారమణ గోవిందో హరి "– శ్రోతలు అందుకున్నారు. " సాకర్ రామ్ దశరథ్ ఘర్ డోలే..నిరాకారి ఘట్ ఘట్ మే బోల్"– తులసీదాస్ భజన్ వినిపించి, ముస్లిం శ్రోతలందర్నీ ఆనంద పరవశులను చేశారు. ( చప్పట్లు) భాగవతార్ సంతోషపడుతూ..

**" శబ్ద బ్రహ్మ పరాత్పర రామా!**

కాలాత్మక పరమేశ్వర రామా!సుఖ నిద్రిత రామా!" -- అయోధ్యలో ఆ బాల రాములవారు, శిలా రూపంలో దర్శనమిచ్చి, అదృశ్య రూపంలో అలసిన ఒడలుతో నిద్రలోకి జారుకున్నారు. అదే సమయంలో, అదను చూచి.. ఆలయ పరిరక్షక దళానికి చెందిన కొందరు గర్భగుడిని సర్దుతుంటే, బంగారు, వెండి ఇటుకలు, నవరత్న మణిమయ హారములు, ఎన్నో ఆభరణములు, హుండీల నిండా దేశీ విదేశీ రూప్యములు పోగులు, పోగులుగా కనిపించాయి. వాటిని చూసి వారికి--" ఫెళ్లుమనె కళ్లు.. దురాశలు ఘల్లుమనె.. గుభిల్లుమనే నిండు హుండీలకు.. ఝల్లుమనియె..మౌన నిఘా నేత్రములకు! ఒక్క నిమిషమ్మునందే.. నయము ..జయమును ..

**భయము ..విస్మయములు గదురా" ( రాగం యిక్తం)**

ఆ అకృత్య ధ్వనులకు మెలకువ వచ్చి, ముష్కరుల తస్కరకాండను చూస్తూ, శిలా రూపుడైనందున విభ్రమరాముడై.. నిస్సహాయ రాముడై, తనలో తాను ఎంతగానో కుమిలిపోయాడట! నాయనలారా! ఒకానొక దినమున ఒక తనిఖీలో ఈ చోరకాండ బట్టబయలైన తర్వాత, బాలరాముల వారి పరామర్శలకు మాన్యులైతేనేమి, సామాన్యులైతేనేమి, రామ భక్తిని ఓట్ల సొమ్ము చేసుకున్న ఐవీలూ..వీఐవీలు రెండోపతండాలుగా తరలివస్తున్నారు. వారిలో ఒక వృద్వాణి.. అనగా వృద్ధ వాణి.. కారులో నుంచి దిగగానే, రోదిస్తూ.. కుప్ప కూలిపోతూ.."ఏసీ రథమలో దేశము తిరిగి.. ఇటుకలు దెస్తిని రామా! రామశిలలని రెచ్చగొట్టుచూ, చిచ్చు రేపితిని రామా! ఏ తీరుగా మము శిక్షించెదవో? కమల నేత్రుడా రావా! " --పశ్చాత్తావ కీర్తన పాడారు. ఎక్కడైతే శ్రీరామనామం వినిపిస్తుందో, అక్కడ శ్రీ ఆంజనేయులు వారు ప్రత్యక్షమవుతారట! ఆ రామ శబ్దానికి వారు వచ్చి, గర్భగుడిలోకి వెళ్లి, అదృశ్య రూపుడై.. విలపిస్తున్న శ్రీరాములవారిని చూసి .. పాదాలకు నమస్కరించి --" విలపించకు శ్రీరామా! నాడు అశోక వనమున సీతమ్మను తలపించకు రఘురామా! "-- ఓదార్చాడు." చూశావా హనుమా! రావణుడితో యుద్ధం చేసి, రెక్కలు కోల్పోయినా, అమ్మవారి నగల మూటను జాగ్రత్తగా తెచ్చి ఇచ్చాడు జటాయువు. చూసి రమ్మని నిన్ను లంకకు పంపితే, అమ్మవారు ఇచ్చిన ఉంగరాన్ని సముద్రంలో పడిపోకుండా, జాగ్రత్తగా తెచ్చి ఇచ్చావు నువ్వు. అప్పగించిన బాధ్యత కోసం బంగారు లేడిగా మారి, నా చేతిలో చచ్చాడు మారీచుడు. చివరకు రావణుడు కూడా, అమ్మవారి బంగారానికి ఆశ పడలేదు. నా విగ్రహాన్ని చూపించి, ఈ కలియుగంబులో రామ భక్తి ముసుగులో ఈ ద్రోహులు, దొంగలు చేస్తున్న దుర్మార్గాన్ని చూసి, ఇక్కడ ఉండలేకపోతున్నాను..హనుమా!"-- భుజం మీద తల ఆనించి విలపించాడు రాముడు."జగద్రక్షకా! తమరు విలపించుట యుగ ధర్మం కాదు. తలుచుకుంటే, నమ్మిన నీ భక్తుల కళ్ళు తెరిపించి, కోదండాన్నే చైతన్యంగా మార్చి, ప్రజా రాముడుగా వర్ధిల్లగలవు."“భండన భీముడార్తజన బాంధవుడుజ్వల బాణ తూణ కోదండ కళా ప్రచండా! "--పద్యం పూర్తి కాకుండానే, శ్రోతలు లేచిపోయి " రామ ద్రోహులు నశించాలి.. నశించాలి " అంటూ, ఆవేశంతో ఊగిపోవడం ప్రారంభించారు. పరిస్థితి గమనించిన భాగవతార్, మంగళ హారతి అందుకున్నారు.' పవమాన సుతుడు పట్టు పాదారవిందములకు.. శుభ మంగళం .. జయ మంగళం "




**– ' నల్లి ' కుట్టు**

# కార్పొరేట్లకు కారుచౌకగా 'రుషికొండ'



రాష్ట్రంలోని ప్రజా వనరులను తన రాజకీయ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చర్యలను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. తాజాగా విశాఖపట్నంలోని రుషికొండను తన అనుయాయులకు ధారాదత్తం చేసేందుకు టెండర్లను ఆహ్వానించే తంతు కూడా ప్రారంభించింది. రుషికొండలో వైసిపి ప్రభుత్వం రూ.450 కోట్లతో ప్యాలెస్‌లు నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని గగ్గోలు పెట్టారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. రుషికొండకి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పర్యటనల మీద పర్యటనలు చేశారు. తమ పార్టీ అనుయాయులతో హైకోర్టులో కేసులు కూడా వేయించారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారు. జగన్‌మోహన్ రెడ్డి నిర్మించిన ఏడు ప్యాలెస్‌లనే కాదు, మొత్తం రుషికొండనే కబళించటానికి టిడిపి – జనసేన – బిజెపి కూటమి అగ్ర నాయకత్వం ప్రయత్నిస్తున్నది. రుషికొండ శిఖర భాగాన్ని కూడా మార్కెట్‌లో పెట్టారు. అంతటితో ఆగలేదు సరికదా... ఇదే అదనుగా రుషికొండ పక్కన ఉన్న మరో తొమ్మిదెకరాల సముద్ర తీర భూమిని కూడా కొల్లగొట్టటానికి వల వేశారు. మొత్తం రుషికొండ భూముల విలువ సుమారు రూ.10 వేల కోట్లకు పైగానే ఉంటుంది. ప్రజల ఆస్తులను కొల్లగొట్టటానికి బూర్జువా పాలక వర్గాలు ఎలా ముందస్తు కుట్ర పూరిత ప్రచారానికి ఒడిగట్టి తమ వశం చేసుకుంటాయనడానికి విశాఖ రుషికొండ మంచి ఉదాహరణ. అధికారంలోకి వచ్చిన తరువాత మొదట అందరినీ ప్యాలెస్‌ల సందర్శనకు అనుమతిస్తాం అన్నారు. ఆ తరువాత కుదరదన్నారు. వైసిపి వలె రుషికొండ చుట్టూ నిషేధాజ్ఞలు విధించారు. ప్రతి నెలా రూ.25 లక్షలు ప్రజాధనం వృథాగా మెయింటినెన్సు ఖర్చవుతుందనే ప్రచారం ప్రారంభించారు. వీటిని ఎలా ఉపయోగించాలో అధ్యయనం చేయటానికి మంత్రుల బృందం వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ బృందం వీటిని ప్రైవేట్‌కు ఇవ్వాలనే భావనను మీడియా ద్వారా లీక్ చేశారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో ప్రజాభిప్రాయ సేకరణ అనే నాటకానికి తెర లేపారు. ప్రజలు పెద్ద ఎత్తున రుషికొండ ప్యాలెస్‌లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టకూడదని తెగేసి చెప్పారు. అంతేగాక దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో సైన్స్ సిటీలు ఉన్నాయని, అందువల్ల ఈ భవనాలను ప్రజల కోసం సైన్స్ సిటీగా, బాలల విజ్ఞాన కేంద్రంగా వినియోగించాలని ప్రభుత్వానికి వేల సంఖ్యలో విజ్ఞాపనలు పంపారు. ఆ విధంగా చేయడం వల్ల విశాఖ ప్రజలకే కాక, మొత్తం పర్యాటకులకు ఎంతో ఉపయోగం జరుగుతుందని తెలిపారు. వీటిలో ఏ ఒక్క దానినీ పరిగణనలోకి తీసుకోలేదు. పైపెచ్చు పర్యాటక అభివృద్ధి, ఇంటర్నేషనల్ డెస్టినేషన్ వంటి మాయమాటలు ముందుకు తీసుకొచ్చారు. ప్రజాభిప్రాయ తంతుతో పాటు సమాంతరంగా ముఖ్యమంత్రి బడా పెట్టుబడిదారులతో విజయవాడలో రుషికొండ ప్యాలెస్‌లపై మరో సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయిలో రుషికొండపై స్టార్ రిసార్ట్స్ నిర్మాణాలకు ప్రెజెంటేషన్లు ఇప్పించుకున్నారు. రుషికొండ సముద్ర తీరంలో ఉన్న ఒక అరుదైన కొండని ప్రజల విజ్ఞాన కేంద్రంగా, సైన్స్ సిటీగా వినియోగించడం కుదరదని, అలా చేస్తే అది అభివృద్ధికి ఆటంకమనే విష ప్రచారానికి పూనుకున్నది. ఆఘమేఘాల మీద ఆసక్తికర సంస్థల పేర టెండర్ల ఆహ్వానాన్ని విడుదల చేసింది. మొత్తం రుషికొండను, దాని చుట్టూ ఉన్న వేల కోట్ల రూపాయల విలువ చేసే మొత్తం భూమిని స్టార్ హోటల్, రిసార్ట్స్ పేర తన అనుయాయులకు ధారాదత్తం చేస్తున్నది. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం పేర 99 ఏళ్లకు దీనిని కట్టబెట్టబోతున్నారు. అనేక దశాబ్దాల చరిత్ర కలిగిన అరుదైన సముద్ర తీర ప్రజా ఉమ్మడి ప్రయోజనాల రుషికొండను ఒక రాజకీయ కార్పొరేట్ సంస్థకి సొంత ఆస్తిగా బదలాయింపు జరగనుంది. ఈ విచ్చలవిడి దోపిడీనే క్రోనీ పెట్టుబడిదారీ విధానం అంటున్నాం. పిపిపి, వృద్ధిరేటు, అభివృద్ధి వంటివన్నీ అడ్డగోలు దోపిడీకి ముద్దు పేర్లు. ఈ ముసుగులో విశాఖ సముద్ర తీరాన్ని, ప్రజా వనరులను యథేచ్ఛగా లూటీ చేస్తున్నారు. ఈ కొండలన్నీ వేల సంవత్సరాలుగా విశాఖ పర్యావరణ సమతుల్యానికి రక్షణ కోటలుగా ఉన్నాయి. 2014లో సంభవించిన ఘోర హుదూద్ తుఫాన్ నుండి కూడా విశాఖ ప్రజలను రక్షించాయి. వేడి గాలులు, ఉష్ణోగ్రత, సముద్ర విస్ఫోటనాలు వంటివి పెరగకుండా దట్టమైన అడవితో కప్పబడి ఉన్న ఈ కొండలు ఈ ప్రమాదాలను నిలవరిస్తున్నాయి. ఇపుడు రుషికొండ చుట్టూ వైజాగ్ బే సిటీ అనే మరొక దానిని కూటమి ప్రభుత్వం తెరమీదకు తీసుకొచ్చింది. చుట్టూ 45 చదరపు కిలో మీటర్ల సముద్ర తీరప్రాంతాన్ని మార్కింగ్ చేసింది. ఈ ప్రాంతమంతా ప్రపంచ శ్రేణి నగరంగా అభివృద్ధి చేస్తామని, కైలాసగిరి నుండి భీమిలి వరకు సముద్ర తీరం మొత్తాన్ని అమెరికా లోని ఫ్లోరిడా సిటీ మియామీ బీచ్ షోర్ కారిడార్, దుబాయ్ జుమేరా బీచ్‌లా అభివృద్ధి చేస్తామని బ్లూ ప్రింట్ ప్రకటించారు. ప్రపంచశ్రేణి క్లబ్బులు, లగ్జరీ హోటళ్లు, ప్రపంచ ప్రమాణాలు కలిగిన రిసార్టులు, సీ వ్యూ రెస్టారెంట్స్, విలాసవంతమైన విల్లాలు, ఎత్తైన ఐకానిక్ నివాస భవనాలు, షాపింగ్ మాల్స్ ఇలా అనేకమైనవి ఈ వైజాగ్ బే సిటీ లో ఉండబోతున్నాయని పేర్కొన్నారు. అత్యంత విలాసవంతమైన ఈ బే సిటీ నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవు కాబట్టి ప్రైవేట్ సంస్థ లతో నిర్మిస్తామని ప్రకటించారు. అంటే మొత్తం బీచ్ ప్రాంతాన్ని ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టబోతున్నారు. కైలాసగిరి, తోట్లకొండ వంటి ప్రముఖ పర్యాటక కొండల్ని కూడా ప్రైవేట్ చెరలోకి బదిలీ చేయనున్నారు. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు బే పార్క్, రాడిసన్ బ్లూ, అదానీ డేటా సెంటర్ వంటి అనేక సంస్థలకు ప్రభుత్వ కొండలను, సముద్ర తీరాన్ని కట్టబెట్టారు. ఇటీవల రిసార్ట్స్ పేర వందల ఎకరాల సముద్ర తీరాన్నీ ధారాదత్తం చేశారు. తాజాగా ఆర్కే బీచ్‌లో లులూ మాల్ అనే సంస్థకు ఏకంగా 2 వేల కోట్ల విలువ కలిగిన భూమిని సమర్పించారు. బీచ్ షాక్స్ పేర నేడు బీచ్‌లో బార్ షాపులు ప్రారంభానికి కూడా తెగబడ్డారు. ఈ ప్రమాదకర చర్యను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా నిస్సిగ్గుగా ఎదురు దాడికి దిగుతున్నారు. కుటుంబ సమేతంగా బీచ్ షాక్స్‌కి వెళ్ళి తనివి తీరా విహరించవచ్చనే ప్రచారానికి దిగారు. బీచ్ షాక్స్‌తో విశాఖపట్నం జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు రావటంతో పాటు రూ.వేల కోట్ల విదేశీ పెట్టుబడులు కూడా వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఇలా విశాఖ నగరమే కాదు మొత్తం రాష్ట్రంలోని తీర ప్రాంతాన్నంతటిని ప్రైవేటు శక్తుల పరం చేయటానికి ప్రభుత్వం పూనుకున్నది. ప్రభుత్వమే హామీగా వుండి పెట్టుబడులకు బ్యాంకుల నుండి రూ.వందలు వేల కోట్లు ఇప్పిస్తున్నది.

**డా॥ బి.గంగారావు**

# కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌లో బంధించాం..

నిర్భయవార్త ప్రతినిధి : ఖమ్మం:

పాపాల భైరవుడు కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌లో బంధించామని ఆ పాపాల భైరవుడికి ఇక విముక్తి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గత ఎన్నికల్లో చెప్పి మరీ బీఆర్ఎస్‌ను పాతాళానికి తొక్కామని మళ్లీ చెబుతున్నా జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే అని.. కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కేది మేమే అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లిలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ అసెంబ్లీకి 2028 డిసెంబర్‌లో ఎన్నికలు జరగవని, 2029 జూన్ లోనే ఎన్నికలు జరుగుతాయన్నారు. కేసీఆర్, ఆయన కుమారుడు, అల్లుడు, కూతురు, భజన పరులు, ఒప్పంద పరులు, దొంగ సర్వేలు చేసే ఏజెన్సీలు సహా అందరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోండి.. వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ సీట్లు 25, అసెంబ్లీ 182కు పెరుగుతాయన్నారు. 182 సీట్లలో 117 సీట్లు గెలిచి రెండో సారి ప్రజాపాలన రాబోతోందన్నారు. భద్రాచలం రాముడి మీద ఆన.. ఇది కాంగ్రెస్ కార్యకర్తల మాట.. ఇది రాసి పెట్టుకో కేసీఆర్ అని శపథం చేశారు. కేంద్రంలోని బీజేపీ తమ పంతం నెగ్గించుకునేందుకు ప్రతిపక్షాలను చీల్చుతోందని దుయ్యబట్టారు.

**బీజేపీతో హరీశ్ రావు మంతనాలు:**

బీజేపీలోకి వెళ్లేందుకు మంతనాలు జరుపుతున్నారో లేదో హరీశ్‌రావు చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నేను బీజేపీలోకి వెళ్లబోనని, బీజేపీతో మంతనాలు జరపడం లేదని హరీశ్ రావు భద్రాచలం రాముడు, కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలన్నారు. కాంగ్రెస్ సొంత సర్వేలో బీఆర్ఎస్ గెలవబోతోందని ఫలితం వచ్చిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇలాగే సర్వేల పేరుతో డబ్బా కొట్టుకున్నారు. కానీ ప్రజల తీర్పు మాకు అనుకూలంగా ఇచ్చారని, ఇప్పుడు వేము జరిపించిన సర్వేలో మాకు వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని ప్రచారం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్ని సీట్లు ఉంటాయో? ఏ రిజర్వేషన్లు ఉంటాయో తెలియకుండానే ఎవరైనా సర్వేలు చేయిస్తారా అని ప్రశ్నించారు.

**మీ రాజకీయాల కోసం గ్రామాలు మునగాలా?:**

కన్నెపల్లి పంప్ హౌస్‌లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతల మాటలపై సీఎం ఘాటుగా రియాక్ట్ అయ్యారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచలం రాముడి గుడి సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని మీ లుచ్చా రాజకీయాల కోసం భద్రాచలం రాముడు, గ్రామాలు మునగాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంట్లో ఒకరంటే మరొకరికి పడదని ధ్వజమెత్తారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని దుర్మార్గులు విష ప్రచారం చేశారు. ఇవాళ నేను కల్వకుంట్లోళ్లను అడుగుతున్న ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పూట ఎప్పుడైనా కరెంట్ వైర్‌ను పట్టుకో కాకిలా మాడి మసి అయిపోతారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్ అన్నారు.

**2023లో అద్భుతం జరిగింది:**

రాజకీయంగా పాలమూరు జిల్లా నాకు ప్రాణం అయితే నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం జిల్లా గుండెకాయలా పని చేసిందని సీఎం చెప్పారు. తెలంగాణలో గత పదేళ్ల రాక్షస పాలన సాగిందన్నారు. 2023 జులైలో ఒక అద్భుతం జరిగిందని బీఆర్ఎస్‌ను కాదని పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఆనాడు ఉప్పెనలా జనం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. కానీ బీఆర్ఎస్ డబ్బు మూటలను తట్టుకుని మీరు ఆ ఎన్నికల్లో గెలవలేరని నాతో మీడియా ప్రతినిధులు అన్నారు. కానీ 65 సీట్లు కాంగ్రెస్ గెలువన్నుందని చెప్పాం గెలిచి చూపించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండుసున్నా వస్తుందని చెప్పాం అదే జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో 2/3 మున్సిపాలిటీల్లో 80 శాతం గెలిచాం. మళ్లీ ఖమ్మంలో బీఆర్ఎస్ విషవు మొక్కను మొలకెత్తనివ్వం అని చాటి చెప్పేందుకు భీమలదండై, ఉప్పెనలా వచ్చిన ప్రజలను చూసి నా గుండె పులకరించిపోయిందన్నారు.

**30 నెలల్లో 1 లక్ష 70 వేల కోట్లు:**

ప్రజాప్రభుత్వంలో రామరాజ్యం తీసుకువస్తామని సీఎం చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వం అన్నారు. నాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అంటే ఇవాళ మా ప్రభుత్వం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులను రాజును చేయాలనే ఉద్దేశంతో రైతుభరోసా నిధులు విడుదల చేశామన్నారు. 9 రోజుల్లో విడత విడత డబ్బులు రైతు ఖాతాలో వేశామన్నారు. ఈ 30 నెలల్లో రైతుల కోసం వివిధ కార్యక్రమాల కోసం 1 లక్ష 70 వేల కోట్లు ఖర్చు పెట్టామని ఇంత ఖర్చు చేసిన ప్రభుత్వం మన దేశంలో మరే రాష్ట్రంలో చేయలేదన్నారు.

# ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ పత్రాలపై సీఈవో క్లారిటీ

నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్ చేపడుతున్నామని, ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఓటు ఉంటుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రతి వ్యక్తికి రెండు ఎన్యూమరేషన్ పత్రాలు ఇస్తామని రెండూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపి ఒకటి బీఎల్‌వోకు ఇవ్వాలని రెండో ఎన్యూమరేషన్ పత్రాన్ని ప్రజల దగ్గరే ఉంచుకోవాలన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒక వేళ ఎన్యూమరేషన్ పత్రం ఇవ్వలేకపోయినా, డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫామ్-6 ఇవ్వాలన్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ జరుగుతుందన్నారు.

**ఆన్ లైన్‌లో ఎన్యూమరేషన్ నింపవచ్చు:**

ఈసీ వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోనూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపవచ్చని స్పష్టం చేశారు. రోహింగ్యాలకు ఓటు హక్కు ఉంటే వారికి 2002 వివరాలు ఉండవు కాబట్టి వారికి నోటీసులు ఇస్తామని నోటీసుల సమయంలో ఫిల్టర్ అవుతుందన్నారు. ఓటును కావాలనే తొలగించరని అలా తొలగించాలంటే ఆషామాషీ విషయం కాదన్నారు. ఓటు తొలగించే ముందు.. సంబంధిత ఓటరుకు సమాచారం ఇచ్చే తీసేయ్యాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా బీఎల్వోలపై వస్తున్న ఫిర్యాదులపై ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తామన్నారు.

# జాతీయ స్థాయిలో సింగరేణికి మరో ఘనత




నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి ఉత్తమ గనుల ఎంపికలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) మరో ప్రతిష్ఠాత్మక ఘనతను సొంతం చేసుకుంది. 2024-25 సంవత్సరానికి గాను సంస్థకు చెందిన ఐదు గనులు అత్యుత్తమ 5-స్టార్ రేటింగ్ సాధించి దేశవ్యాప్తంగా ఉత్తమ గనుల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈసారి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్, ఆర్కే-6, సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్, రామగుండం-3 ఏరియాలోని ఆర్జీ ఓసీ-1 గనులు 5-స్టార్ రేటింగ్ సాధించాయి. దేశవ్యాప్తంగా 382 గనులు దరఖాస్తు చేయగా, కేవలం 50 గనులు మాత్రమే ఈ అత్యున్నత గుర్తింపుకు ఎంపికయ్యాయి. వాటిలో ఐదు గనులు సింగరేణివే కావడం విశేషం. గత ఏడాది నాలుగు గనులు మాత్రమే ఈ గుర్తింపు పొందగా, ఈసారి ఐదు గనులు ఎంపిక కావడం సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా నిలిచింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులు, సిబ్బందిని అభినందించారు. రక్షణ ప్రమాణాలు, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి అంశాల్లో ఈ గనులు ఆదర్శంగా నిలిచాయని పేర్కొంటూ, ఇతర గనులు కూడా వీటిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కేంద్ర బొగ్గు శాఖ అనుబంధ సంస్థ కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీఓ) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రేటింగ్ ప్రక్రియలో గనుల పనితీరు, సాంకేతికత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, సామాజిక బాధ్యత తదితర ఏడు విభాగాల్లోని 50 ప్రమాణాల ఆధారంగా మూల్యాంకనం నిర్వహిస్తారు. నిపుణుల బృందం ప్రత్యక్షంగా గనులను పరిశీలించిన అనంతరం 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన గనులకు 5-స్టార్ రేటింగ్ ప్రకటిస్తారు. ఇదిలా ఉండగా, ఈసారి సింగరేణికి చెందిన మరో 17 గనులు 4-స్టార్ రేటింగ్ సాధించాయి. స్వల్ప మార్కుల తేడాతో అవి 5-స్టార్ రేటింగ్‌ను కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. సింగరేణిలో అమలవుతున్న రక్షణ ప్రమాణాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమర్థవంతమైన గని నిర్వహణకు ఈ గుర్తింపులు నిదర్శనమని సంస్థ అధికారులు పేర్కొన్నారు.

# పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నిర్భయవార్త ప్రతినిధి : హుజూర్ నగర్:

రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో రూ. 125 కోట్లతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్ల మోడల్ కాలనీలో రూ. 20 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, అంగన్ వాడి భవనం, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైన్స్ , వీధి లైట్లు, పిల్లల ఆట స్థలం, షాపింగ్ కాంప్లెక్స్, ఆర్చ్ లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. హుజూర్ నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లుల్లో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని, రాష్ట్ర విభజన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసినదని, తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల, కృషి, ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం అని, దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, రూ. 75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు.



# భద్రాద్రి రాముడిపై ఆన..

(మొదటి పేజీ తరువాయి)

2023 జులైలో ఇక్కడ ఒక అద్భుతం జరిగింది. నాటి బీఆర్ఎస్ అహంకార పాలనను కాదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఆనాడు ఉప్పెనలా జనం కాంగ్రెస్ వైపు వచ్చారు. సరిగ్గా 36 నెలల తర్వాత మళ్లీ అదే జులైలో ఇవాళ ప్రజాపాలనను ఆశీర్వదించడానికి రైతాంగం మళ్లీ ఉప్పెనలా తరలివచ్చింది" అని హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణలో బీఆర్ఎస్‌ను మళ్లీ మొలకెత్తనీయబోమని ఇక్కడి ప్రజలు ఒట్టు పెట్టారు. అందుకే ఆ పాపాల భైరవుడిని ఫాంహౌస్‌లో బంధించారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కొంటావని కొందరు నన్ను అడిగారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే గంటాపథంగా చెప్పా. మేము అన్నట్టే ఎన్నికల్లో 64 సీట్లు సాధించాం. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో మరో రెండు సీట్లు గెలిచి మా బలాన్ని నిరూపించుకున్నాం" అని గుర్తుచేశారు.

**భద్రాచలం రాముడిపై ఆన.. 2029లో 117 సీట్లతో మళ్లీ మనదే పీఠం!**

భవిష్యత్తు ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం రాముడి సాక్షిగా సంచలన ప్రతిన పూనారు. "2029 జూన్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత రాష్ట్రంలో పార్లమెంట్ సీట్లు 25కు, అసెంబ్లీ సీట్లు 182కు పెరుగుతాయి. ఆ 182 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే 117 సీట్లు గెలిచి, రెండోసారి సగర్వంగా ప్రజాపాలనను తీసుకొస్తుంది. భద్రాచలం రాముడి మీద ఆన వేసి చెబుతున్నా.. ఇది కేవలం నా మాట కాదు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పూనిన ప్రతిన" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

త్వరలో మరో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతి గజాన్ని సర్వే చేసి సాగులో ఉన్నా రైతులకు మ్యాప్ లతో సహా భూధార్ కార్డులను అందజేస్తామన్నారు. రైతులను రాజులను చేస్తామని చెప్పినట్లుగా ఆ ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వచ్చిన ప్రతి ఎలక్షన్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారంటే అదే మా పని తీరుకు నిదర్శనం అన్నారు.

**విషం కక్కుతున్నారు:**

కడుపులో విషం పెట్టుకుని ప్రతిపక్షాలు విషం కక్కుతున్నాయన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్‌కు ప్రజలు రెండు సార్లు బుద్ధి చెప్పారని, రాబోయే ఎన్నికల్లో మరోసారి వారికి భంగపాటు తప్పదన్నారు. రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరైందన్నారు. ఆ తర్వాత మూడు, నాలుగో విడత కూడా ఇస్తామని అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్..

(మొదటి పేజీ తరువాయి)

రూ. 5వేలే ఇచ్చేది. గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులు జమ చేసేందుకు 160 రోజులు పట్టేది. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఎగ్గొట్టిన వడ్డీలేని రుణాలను కూడా అందిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇస్తాం. ఇప్పటికే మహిళలకు రూ. 67 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాం' అని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం తెలిపారు.

# కాంగ్రెస్‌పై రెచ్చిపోయిన బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు కంటి చూపు సమస్యా? లేక రాజకీయ సంకల్పం లోపించిందా? అని నిలదీశారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ శ్రేణులకు ఆయన ఒక వినూత్న పిలుపునిచ్చారు. ప్రతి బీజేపీ కార్యకర్త కాంగ్రెస్ నాయకుల కోసం ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని సూచించారు. "నేత్ర పరీక్షల తర్వాత కూడా వారికి అక్కడ చెరువు కనిపించకపోతే.. సమస్య కంటి చూపులో లేదు, వారి రాజకీయాల్లోనే ఉందనేది స్పష్టమవుతుంది" అని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్ అవసరాల కోసమే ఖీమా గీతలు మారుతున్నాయి..**

చెరువుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ రాజకీయ అవసరాలకు అనుగుణంగానే ఎఫ్ఎల్ గీతలు మారుతున్నాయనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలపడుతున్నాయని పేర్కొన్నారు. "పేదలకు ఒక న్యాయం.. అధికార పక్షానికి, వారి మిత్రపక్షాలకు దగ్గరగా ఉన్నవారికి మరో న్యాయమా? చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలి కానీ.. ఇలా సెలెక్టివ్‌గా ఎంపిక చేసుకుని అమలు చేయడం సరికాదు" అని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన ద్వంద్వ వైఖరిని వీడాలని, రాష్ట్ర ప్రజలందరికీ కనిపిస్తున్న నిజం ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌లో తొలి బోనం జగదాంబిక అమ్మవారికే

## మంత్రి కొండా సురేఖ వెల్లడి

నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:




హైదరాబాద్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాలు ఇక్కడి గంగా జమున తెహజీబ్ ప్రత్యేకతను చాటుతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ, ముస్లిం పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదని మంత్రి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారి దేవస్థానంలో మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీ, ఐఅండ్ పీ ఆర్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**తొలి బోనం..**

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గోల్కొండ జగదాంబికా అమ్మవారి చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాఢ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. జూలై 16 నుంచి ఆగష్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జూలై 16న లంగర్ హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే అమ్మవారి బోనం సమర్పణ, తొట్టెలు రథం ఊరేగింపు, మెట్ల పూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి జూలై 16, 19, 23, 26, 30, ఆగష్టు 2,6,9,13 తేదీల్లో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, ప్రత్యేక బస్సులు తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని స్పష్టం చేశారు.

# స్కాన్ అండ్ రిటర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ప్రారంభం




హైదరాబాద్ జులై 10 నిర్భయవార్త సిటీ బ్యూరో :పోగొట్టుకున్న వస్తువులను గుర్తించి యజమానికి చేరవేసే డిజిటల్ ఫ్లాట్ ఫారమ్ రూపొందించడం అభినందనీయం అని మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సింగరేణి కాలరీస్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీను జంగావంకర్ రూపొందించిన "ంఝఱఅఆఅఞవఅఘఅ.ఱఅ" వెబ్ సైట్ ను లైబ్రరీ సైన్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ రిటైర్డ్ ఛైర్మెన్ ప్రొఫెసర్ విశ్వమోహన్ , టీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు కె విరహత్ అలీ , ఇంటర్ బోర్డు రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ చిలువేరు రఘురాం లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బిజీ ప్రపంచంలో చాలా మంది తమ పర్సులను , లాగేజ్ బ్యాగులను , స్టడీ సర్టిఫికెట్లను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఆ వస్తువులు దొరికిన వ్యక్తులు నిజాయితీగా యజమానులకు తిరిగి పంపించాలంటే వివరాలు తెలియక అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం శ్రీను జంగావంకర్ ఈ వెబ్ సైట్ ను రూపొందించారని తెలిపారు. ఈ వెబ్ సైట్ లో లాగిన్ అయ్యి మన వివరాలను నమోదు చేసుకుంటే , ఒక క్యూఆర్ కోడ్ వస్తుందని తెలిపారు. ఆ కోడ్ స్టిక్కర్ ను మన వస్తువులకు అంటించుకోవచ్చునని వివరించారు. ఆ వస్తువు ఎవరికైనా దొరికినప్పుడు వారు తమ మొబైల్ గూగుల్ లెన్స్ కెమెరా ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే , ఆ వస్తువు యజమానికి అది ఎక్కడ ఉందో వెంటనే సమాచారం అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సేవ విద్యార్థులు , ఉద్యో గులు , వృద్ధులు , తరుచు ప్రయాణం చేసే వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వెబ్ సైట్ లో ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకొని , తమ వస్తువులను కాపాడుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను రాజీవ్ లింక్ వైరా ప్రాజెక్టులకు వదిలిన ఎమ్మెల్యే.



వైరా జులై 10 నిర్భయవార్త రిపోర్టర్. గోదావరి జలాలను సీతారాముల లిఫ్ట్ కెనాల్ ద్వారా వైరా నియోజకవర్గానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సాగర్ కెనాల్ సమీపంలో గోదావరి జిల్లాలో నాగార్జునసాగర్ కాలువలోకి శుక్రవారం వదిలిన సందర్భంగా గోదావరి జలాల కు పసుపు కుంకుమ వదిలి ప్రత్యేక పూజలు చేశారు. మా సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల మేలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ప్రాజెక్టు సీతారామ లిఫ్ట్ కెనాల్ నిర్మాణం చేయడం జరిగిందని రైతుల శ్రేయస్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని గోదావరి జలాలతో వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా లేరని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేటిపారుదల శాఖ ఎస్. ఈ శ్రీనివాస రెడ్డి, ఈ. ఈ బాబురావు, డి ఈ చంద్రశేఖర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకున్న వారే నిజమైన జర్నలిస్టులు

## మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి







హైదరాబాద్ జులై 10నిర్భయవార్త సిటీ బ్యూరో : ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా, నీతి, నిజాయితీ, నిర్భీతితో పనిచేస్తూ, వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకునేవారే నిజమైన జర్నలిస్టులని, అలాంటి వారినే సమాజం అక్కున చేర్చుకుంటుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులను కొందరు అంగట్లో సరుకుగా మార్చి, దాని విలువ లేకుండా చేసారని, ఈ చర్య వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. అక్రెడిటేషన్ అనేది వృత్తి గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. మీడియా రంగాన్ని కలుషితం చేస్తూ అపహాస్యానికి గురిచేస్తున్న వారిని గుర్తించి, వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీడియాలో చోటు చేసుకుంటున్న పరిణామాలను ఆసరగా చేసుకుంటూ, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు సాధించుకున్న సౌకర్యాలను, చట్టాలను రద్దు చేసేస్తుందని, ఆ చర్యలను అడ్డుకోవాలంటే జర్నలిజం వృత్తి నిబద్ధతను మనం నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆయన సూచించారు. సామాన్యుల భావప్రకటన స్వేచ్ఛకు సోషల్ మీడియా మంచి వేదిక అయినప్పటికీ, అందులో మంచితో సమానంగా చెడు, కల్పితాలు, అవాస్తవాలు ట్రోల్ అవుతుండడంతో దానికి విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంతోనే దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సవరిస్తూ కఠినమైన నిర్ణయాలను తీసుకోబోతుందని ఆయన అప్రమత్తం చేసారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వీడియో జర్నలిస్టులు సంఘటితమై బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఫోటో గ్రఫీ డే మాదిరిగానే వీడియో గ్రఫీ డే ను కూడా నిర్వహించడానికి అకాడమీ యోచిస్తుందన్నారు. ఏఐ ను తట్టుకొని నిలబడే విధంగా వీడియో జర్నలిస్టులకు అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా వీడియో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి తమ సంఘం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులతో పాటు ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వీడియో జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని విరాహత్ అలీ కోరారు. తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సన్నీ, అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు వనం నాగరాజు, టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అక్రెడిటేషన్ కార్డుల ప్రదానోత్సవం జరిగింది.



# గ్రామాలలో నాటు సారాను నియంత్రించాలి

## బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

## జిల్లా నాయకురాలు సాధన పెల్లి దేవి



ములుగు జూలై 10 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో విచ్చలవిడిగా గ్రామాలలో నాటుసారా విక్రయాలు నియంత్రించాలని, నాటు సారా అమ్మకదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులు ఎత్తివేయాలని శుక్రవారం వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావుకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) బృందం ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు సాధన పెల్లి దేవి మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా, బెల్ట్ షాపుల వలన అనేక కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని, సారాకు బానిసైన వారు మహిళలపై దాడులకు ఆకృత్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు .ప్రధానంగా పేద కుటుంబాలు సారావలన రోడ్డు పాలవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు బెల్ట్ షాపులు గుడి బడి అని తేడా లేకుండా ప్రతి సందులో ఒక బెల్ట్ షాపు అవతరించిందని, మహిళలు, విద్యార్థినిలు రోడ్లపై నడవడానికి భయపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయని విమర్శించారు ఐద్వా ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సార అమ్మకాలు, బెల్ట్ షాపుల వ్యవహారంపై మహిళలను చైతన్యవంతులు చేస్తామని ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో సారా రహిత మండలంగా తీర్చిదిద్దే విధంగా తమ సంఘం కృషి ఉంటుందని పేర్కొన్నారు ఈ బృందంలో మజ్జ సుహాసిని, సినిగిరి సత్యవతి, మడకం పుష్ప, మడకం తిరుపతమ్మ, మడకం దేవి, సమ్మక్క, శ్యామల కేత, రాజేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు


# వేగ పరిమితులు పాటించండి..

## సురక్షితంగా గమ్యస్థానానికి చేరండి :ఎస్ఐ కె తిరుపతి రావు




ములుగు జూలై 10 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)ములుగు జిల్లా వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక లారీల డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ. కె తిరుపతి రావు మాట్లాడుతూ అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఇసుక లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణయించిన వేగ పరిమితిలోనే వాహనాలు నడపాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడిపే డ్రైవర్లపై కేసులు నమోదు చేయడంతో పాటు ఈ-చలాన్లు విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 10 ఈ-చలాన్లు విధించి రూ. 2,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. సురక్షితంగా చేరుకోండి-- సురక్షితంగా బయలుదేరి, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోండి" అనే సందేశంతో ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



సింగరేణి జూలై 10 నిర్భయవార్త రిపోర్టర్. సింగరేణి మండలంలో విద్యాసంస్థల బంద్ శుక్రవారం నాడు విజయవంతం అయింది. ఈ సందర్భంగా కారేపల్లి హైస్కూల్లో ఎస్.ఎఫ్.ఐ, ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో బంధు కొనసాగింది. చిలుముల భరత్,అధ్యక్షతన బందును ఉద్దేశించి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ం కుమార్, ఆకాష్ సాయి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యపరుస్తూ సుమారు 23 వేల పాఠశాలను రేవంత్ ప్రభుత్వం కోరుకుంటున్నాదని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో వేలకు కోట్లు ఖర్చు చేస్తూ ప్రస్తుతం ఉన్న ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ ప్రభుత్వ కళాశాలలు స్కూలు లను నిర్వీర్యం చేయబూనుకున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తులు ఉపాధ్యాయుల త్యాగంతో నడుస్తున్నాయని పేర్కొన్నారు. కారేపల్లిలో బీసీ హాస్టల్ కి సొంత భవనం నిర్మించాలని, ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు స్కూలుసు కాలేజీల్లో అధిక ఫీజులను అరికట్టాలని విద్యా కార్పో రేటికర్ణను ఆపాలని వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ బంద్ లో ప్రైవేటు స్కూల్స్, కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా మోడల్ స్కూల్ కస్తూరిబా గవర్నమెంట్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వెళ్లి విద్యార్థులకు వివరించి బందు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దిలీప్, శరత్,విష్ణు,సాయిరాం, అనిల్ మరియు ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు ఇసుక లారీల రవాణాను నిలుపుదల చేయాలి

## బస్సులను నిలుపుదల చేసే ఆలోచనలో ఆర్టీసీ: సిపిఎం



ములుగు జూలై 10 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే వరకు చర్ల ఇసుక లారీలను పూర్తిగా నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసమై ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి తమ లక్ష్యం అని చెప్పుకునే అధికార పార్టీ ఎమ్మెల్యే వెంకట్రావు హామీలు, మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టడానికి సరిపోతుందని విమర్శించారు రోడ్ల దుస్థితిపై ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని, ఒక్క ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు, రోడ్ల మరమ్మతులకు నిధులు ఎక్కడి వరకు వచ్చాయో ఎమ్మెల్యే మండల ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో చర్ల ఇసుక లారీలను వెంకటాపురం మీదుగా వస్తే చర్యలు తీసుకుంటానని ప్రకటించిన ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఎందుకు నీరు కారిపోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. " అసలే ములుగే నక్కపై తాటి పండు పడినట్లుగా" అసలే రోడ్లు బాగు లేకుండా ఉంటే పక్క జిల్లా లారీలు వేలాదిగా మండలం పై నుండి తరలించటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆర్ అండ్ బి శాఖ ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మండలంలో 45 కిలోమీటర్లు ప్రధాన రహదారి ఇసుక లారీల రాకపోకల వల్ల గుంతలు మయంగా మారిందని అన్నారు, వర్షపు నీటితో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని, మండలంలో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. అత్యవసర సేవలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, గర్భిణీలు, రోగులు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి నిత్యం నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దీంతోపాటు రోడ్లు దుస్థితి, గుంతల వల్ల భద్రాచలం ఆర్టీసీ డిపో వారు బస్ సర్వీస్ లను నిలుపుదల చేసే ఆలోచనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ కలిసి వస్తే చర్ల ఇసుక లారీలను అడ్డుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను మండల కమిటీ సభ్యులు, కంఠం సత్యం, గుండమల్ల ప్రసాదు, బోగట విజయకుమార్, సాధన పెల్లి దేవి,సుహాసిని, శీను, మాణిక్యం, కట్ట మహేశ్వర రావు, సత్యవతి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు

## రద్దీగా శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం



జులై 10 నిర్భయవార్త,జిల్లా ప్రతినిధి: గుమ్మడిదల మున్సిపాలిటీ ఐడిఏ బొంతపల్లి పరిధిలోని వీరన్న గూడెంలో భద్రకాళి సహిత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీనులకుంది తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా అధికారులు దర్శన ఏర్పాట్లు సజువుగా నిర్వహించారు, ఆలయంలో శనివారము,ఆదివారము భక్తుల రద్దీ ఎక్కువ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## హీరోయిన్ మీనాక్షి చౌదరి సందడి




జులై 10 నిర్భయవార్త, జిల్లా ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా బీరంగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ను టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి పజ్వాలతో మాల్ను ప్రారంభించిన ఆమెకు అభిమానులు ఘన స్వాగతం పలికారు మీనాక్షి చౌదరిని చూడడానికి అభిమానులు ఎగబడ్డారు.

## తెలంగాణ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

### జులై 15 నుంచి ఈహెచ్ఎస్ హెల్త్ కార్డుల అమలు..

TELANGANA STATE GOVERMENT
EMPLOYEES HEALTH SCHEME

హైదరాబాద్,నిర్భయవార్త ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) హెల్త్ కార్డులను జులై 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)తో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈహెచ్ఎస్ అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశం కలగనుంది. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మరోవైపు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని వారు పేర్కొన్నారు. హెల్త్ కార్డుల అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పటాన్‌చెరు పోలీసులు



జులై 10 నిర్భయవార్త, జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఆమె భర్త మరియు చిన్నారి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,రేగోడుహూ మండలంలోని కోత్వాన్ పల్లి గ్రామానికి చెందిన వీరొల్ల గోపాల్‌తండ్రి సాయన్న, వయస్సు 36 సం. అను వ్యక్తి సంవత్సరాలుగా తన భార్య ప్రవల్లిక మరియు పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ సభ్యులు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం కొత్వాన్ పల్లి గ్రామానికి వచ్చి, పనులు ముగించుకుని ఈ రోజు టీఎస్ 09 టీఎస్ 4290హూనంబరు గల స్కూటీపై తిరిగి హైదరాబాద్‌కు వెళుండగా ప్రమాదం చోటుచేసుకుందిమధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో, ఇస్నాపూర్ చౌరస్తా డాగ్వాగరట్రిఓ గల ఐసిఐసిఐ బ్యాంక్ దగ్గరకు రాగానే స్కూటీ వెనుక నుంచి వచ్చిన మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ట్రైలర్ లారీహూహూనెంబర్ ఎమ్ హెచ్ 46 బిబి 0793 గల దానిహూ డ్రైవర్ తన లారీని అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో స్కూటీని ఢీకొట్టినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు మరియు చిన్నారి రోడ్డుపై పడిపోయారు. ఈ క్రమంలో లారీ చక్రం ప్రవల్లికపై నుంచి వెళ్లడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి ప్రవల్లిక వయస్సు 32 సం.లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త మరియు ఇద్దరు చిన్నారులు నక్షత్ర, ప్రిన్స్ లకు గాయాలు కాగా చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ వినోద్ సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

## కౌన్సిలర్ల గైర్హాజర్ :రాజకీయ వర్గాల్లో చర్చ



జులై 10 నిర్భయవార్త, జిల్లా ప్రతినిధి: గుమ్మడిదల మున్సిపాలిటీ జనరల్ సమావేశానికి పలువురు బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం రాజకీయంగా చర్చిని అంశమైంది! తాగునీరు,రక్షిత మంచినీళ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యలపై చర్చించవలసిన సమావేశానికి హాజరు కావక్కోకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి! కొందరు తీర్థయాత్రలకు వెళ్లినట్లు సమాచారం. ఈ గైర్హాజరుకు చైర్మన్ పై అసంతృప్తి, అంతర్గత విభేదాలు లేదా వ్యక్తిగత కారణాలేనా అనే చర్చ కొనసాగుతుంది.

## కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన బీఆర్ఎస్ నేతల బృందం..




ఢిల్లీ,నిర్భయవార్త : కేంద్ర ఎన్నికల సంఘాన్ని(ఈసీఐ) బీఆర్ఎస్ నేతల బృందం కలిసింది. శుక్రవారం ఢిల్లీకి చేరుకున్న నేతలంతా సర్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో డబుల్, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను ఈసీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈసీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓటర్ జాబితాలో ఉన్న డబుల్, డూప్లికేట్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నకిలీ, డూప్లికేట్ ఓట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూచించారు. అదే సమయంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపైనా పలు సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు. ఓటర్ జాబితాల ప్రక్షాళన పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా జరగాలని ఈసీఐకి సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు అనవసరంగా తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరగాలంటే ఓటర్ జాబితా పూర్తిస్థాయిలో తప్పులు లేకుండా ఉండటం అత్యంత కీలకమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

## కారేపల్లిలో "హనుమాన్" వ్యాయామశాల ప్రారంభోత్సవం



సింగరేణి జూలై 10 నిర్భయవార్త రిపోర్టర్.: కారేపల్లి బస్‌స్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "హనుమాన్ జిమ్, కార్డియో" ను శుక్రవారం సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ, యువత ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు వ్యాయామం ఎంతో అవసరమని, కారేపల్లి యువతకు ఆధునిక సౌకర్యాలతో జిమ్ అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. జిమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, జిమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



ములుగు జూలై 10 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి): ప్రభుత్వ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం వెంకటాపురం మండల వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కొప్పుల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర హాస్టల్‌కు నూతన భవనం మంజూరు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తరగతి గదులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, మహేందర్, జోష్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేసిన ఈగల్ ఫోర్స్

హైదరాబాద్, జులై 10,నిర్భయవార్త ప్రతినిధి : బాలానగర్‌లోని ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ ఫోర్స్ టీం శుక్రవారం బట్టబయలు చేసింది. స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఆకాష్ అనే వ్యక్తిని ఈ టీం అరెస్ట్ చేసింది. అతడి ద్వారా మరో 29 మంది గంజాయి వినియోగదారులను అదుపులోకి తీసుకుంది. వీరందరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. దీంతో వారందరికీ పాజిటివ్ వచ్చింది. అలాగే 29 మంది నుంచి 17.8 గ్రాముల గంజాయిని ఈగల్ ఫోర్స్ టీం స్వాధీనం చేసుకుంది. రూ.500కు 5 గ్రాముల చొప్పున ఈ ముఠా గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించింది. పట్టుబడిన వారిలో 11 మంది సింగిల్ పేరెంట్ పిల్లలు కాగా మరో ముగ్గురు అనాథలు అని ఈ టీం వివరించింది. అలాగే ఫతేనగర్, ధూల్‌పేట్, నానక్‌రామ్‌గూడ ప్రధాన గంజాయి సరఫరా కేంద్రాలుగా ఉన్నాయని ఈ విచారణలో గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న 78 ఏళ్ల చంద్రమ్మ పరారీ ఉంది. ఇక పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈగల్ టీం వివరించింది. డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ కోసం హాట్‌స్పాట్లలో ఆకస్మిక దాడులు కొనసాగుతాయని ఈగల్ ఫోర్స్ స్పష్టం చేసింది. డ్రగ్స్ విక్రయంపై ఈ రోజు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు ఫిర్యాదు వచ్చింది. దీంతో ఈగల్ టీం ఈ ఆపరేషన్ చేపట్టింది.

# ప్రభుత్వ బడి నుంచి ప్రపంచ వేదికకు: డా. రామకృష్ణ 'విద్యా ప్రస్థానం'

### ఐఐటీ ప్రొఫెసర్‌కు ప్రతిష్ఠాత్మక "అవుట్‌స్టాండింగ్ సీఎస్ఐ ఫ్యాకల్టీ వాలంటీర్ అవార్డు--2026"

అశ్వారావుపేట జూలై 11 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి )ఈ రోజు నేర్చుకుంటేనే... రేపటి భవిష్యత్తుకు నాయకత్వం వహించగలం" అనే నినాదంతో గ్రామీణ మట్టిలో నుంచి ఎదిగిన విద్యా కిరణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పేరాయిగూడెంకు చెందిన డా. రామకృష్ణ కొలికిపోగు. అశ్వారావుపేటలోని ప్రభుత్వ పాఠశాలలోనే 1 నుండి 10వ తరగతి వరకు చదివి, పరిమిత వనరులనే జీవిత పాఠాలుగా మలుచుకున్న ఆయన, నేడు అంతర్జాతీయ స్థాయిలో విద్యా, సాంకేతిక రంగాలలో తెలంగాణ ఖ్యాతిని చాటుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఆయనను ప్రతిష్ఠాత్మక "అవుట్‌స్టాండింగ్ సీఎస్ఐ ఫ్యాకల్టీ వాలంటీర్ (మేల్) అవార్డు -- 2026" వరించింది. దేశంలోని ప్రముఖ వృత్తి సేవా సంస్థ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ప్రకటించిన ఈ పురస్కారం, దాదాపు రెండు దశాబ్దాలుగా ఆయన కంప్యూటర్ సైన్స్, సాంకేతిక విజ్ఞాన వ్యాప్తి, పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధానానికి చేసిన నిరంతర కృషికి దక్కిన అరుదైన గౌరవం.

పరిశోధన -- సామాజిక సేవల త్రివేణీ సంగమం డా. రామకృష్ణ కేవలం తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా అకాడమిక్, పరిశోధన, సామాజిక రంగాల్లో విశేష ముద్ర వేశారు. కృత్రిమ మేధస్సు ), యంత్ర అభ్యాసం , డేటా సైన్స్ రంగాలలో 70కు పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించారు.

విజ్డమ్ సొసైటీ: విద్య, ఉపాధి, పారిశ్రామికత, సాధికారత ప్రధాన సూత్రాలుగా గ్రామీణ యువత, మహిళల అభ్యున్నతికి ఈ సంస్థ ద్వారా కృషి చేస్తున్నారు. నెక్స్ట్ జనరేషన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్: నగరాల తరహాలోనే గ్రామీణ పిల్లలకు కూడా నాణ్యమైన ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యను అందించడమే ధ్యేయంగా దీనిని స్థాపించారు.

వి-మేధా క్లబ్ (జదీ×): "సమాజ హితం కోసం సాంకేతికత" అనే నినాదంతో విద్యార్థుల్లో సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నారు.

అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ ముద్ర

ప్రస్తుతం IEEE SSIT హైదరాబాద్ సెక్షన్ చాప్టర్ ఉపాధ్యక్షుడిగా, గ్లోబల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, అంతర్జాతీయ MDEI కింద ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 12 మంది అగ్రశ్రేణి నాయకులలో ఒకరిగా నిలిచారు. ఆ కార్యక్రమం ద్వారా లభించిన అంతర్జాతీయ గ్రాంట్‌ను సైతం వ్యక్తిగత అవసరాలకు వాడకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం బాధ్యతాయుత కృత్రిమ మేధస్సు -- సైబర్ సురక్షిత భవిష్యత్తు" అవగాహన కార్యక్రమాలకు కేటాయించి తన సేవా నిరతిని చాటుకున్నారు. ప్రతిభ ఒక్కటే విజయాన్ని ఇవ్వదు. క్రమశిక్షణతో కూడిన నిరంతర అభ్యాసమే శాశ్వత విజయానికి పునాది. ప్రభుత్వ విద్య నాణ్యతలో



ప్రైవేటుతో పోటీపడాలి. అవకాశాలు పుట్టుకను బట్టి కాదు, ప్రతిభను బట్టి రావాలి. డా. రామకృష్ణ కొలికిపోగుఅవార్డుల హారంగతంలో ఆయన అందుకున్న అంతర్జాతీయ ×జుజుజు ఉత్తమ పరిశోధనా పత్ర పురస్కారం (2013), సావిత్రిబాయి పూలే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (2021), టిటా సోషల్ ఇన్నోవేషన్ ఎక్సలెన్సీ అవార్డు (2022), ఐకానిక్ బెస్ట్ టీచర్ అవార్డు (2024), IEEE SSIT MDEI గ్లోబల్ అవార్డు (2026) ల సరసన తాజాగా చేరిన CSI అవార్డు' ఆయన నిరంతర విద్యా యజ్ఞానికి మకుటాయమానంగా నిలిచింది. అశ్వారావుపేట ప్రభుత్వ బడి నుంచి ప్రపంచ వేదికల వరకు సాగిన డా. రామకృష్ణ ప్రస్థానం నేటి యువతకు, గ్రామీణ విద్యార్థులకు గొప్ప దిక్సూచిగా నిలుస్తోందని విద్యావేత్తలు, పట్టణ ప్రజలు కొనియాడారు

# విద్యార్థుల్లో జిజ్ఞాస, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉపాధ్యాయుల లక్ష్యం

### సాంకేతిక పరిజ్ఞానంతో బోధనను మరింత ప్రభావవంతంగా మార్చాలని పిలుపు:కలెక్టర్ మను చౌదరి







కూకట్‌పల్లి, జూలై 10 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా, వారిలో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, సామాజిక బాధ్యత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. శుక్రవారం కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హిందీ పండితుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుకాదేవితో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని అన్నారు. హిందీ భాషా ప్రావీణ్యంతో పాటు విద్యార్థులు స్టేజ్‌పై ధైర్యంగా మాట్లాడేలా, తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తీకరించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే తపన పెంచడమే ఉపాధ్యాయుడి విజయమని పేర్కొన్న కలెక్టర్, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైన విద్యా వనరులు, లెర్నింగ్ సాఫ్ట్‌వేర్ అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎంఆర్ఓ అశోక్, ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

### ఘనంగా నిర్వహించిన 10వ వార్డు కౌన్సిలర్ మిండా. హరిబాబు





అశ్వరావుపేట జులై 11 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి )అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారులకు యూనిఫాంలను స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ.. చిన్నారుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి, ముందస్తు విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన చిన్నారికి చేరేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనిఫాం ధరించడం ద్వారా పిల్లల్లో చిన్నతనం నుంచే క్రమశిక్షణ, సమానత్వ భావన పెంపొందుతాయి. ఇది వారిలో చదువుపై మరింత ఆసక్తిని పెంచుతుంది.

మిండా హరిబాబు, 10వ వార్డు కౌన్సిలర్

చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యా విషయాల్లో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. వార్డులోని పిల్లల సంక్షేమం, విద్యాభివృద్ధికి సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలకైనా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హరిబాబు హామీ ఇచ్చారు. నేటి చిన్నారులే రేపటి పౌరులని, వారు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అంగన్వాడీ యూనిఫాంల పంపిణీ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, కరుణా, రాంబాబు, శేఖర్, మస్తాన్, బాలాజీలతో పాటు అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపులో అక్రమ వసూళ్ల ఆరోపణలు..

### అధికారుల తీరుపై వ్యాపారుల ఆగ్రహం
### ఎంపిక చేసిన దుకాణాలపైనే చర్యలంటూ విమర్శలు
### కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు వ్యాపారుల సన్నాహాలు








కూకట్పల్లి జూలై 10 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: షేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. చర్యల పేరుతో కొంతమంది వ్యాపారులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, మరికొందరికి మినహాయింపులు ఇస్తున్నారని స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు. వివేకానంద నగర్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఆక్రమణల తొలగింపు సందర్భంగా స్నేహ చికెన్ సెంటర్ బోర్డును తొలగించిన అధికారులు, పక్కనే ఉన్న అభి టిఫిన్ సెంటర్ వద్ద మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెళ్లిపోయారని వ్యాపారులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అక్రమ వసూళ్లు జరిగాయని వారు ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఎక్స్‌ప్రెస్ జ్యూస్ పాయింట్ వద్ద కొంతమంది సిబ్బంది, పోలీసులు జ్యూస్‌లు తాగి డబ్బులు చెల్లించకుండా వెళ్లిపోయారని, మరికొందరు వాటర్ బాటిళ్లు కూడా తీసుకెళ్లారని వ్యాపారులు ఆరోపించారు. సైన్‌బోర్డులకు పన్నులు చెల్లించి, అవసరమైన అనుమతులు తీసుకున్నప్పటికీ వాటిని తొలగించడం ఎంతవరకు సమంజసమని అధికారులు సమాధానం చెప్పాలని వ్యాపారులు ప్రశ్నించారు. ఈ విషయంపై అందరూ కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొంతమంది వ్యాపారులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును కలిసి తమ సమస్యను వివరించగా, ఆయన టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి వ్యాపారులకు కొంత గడువు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అనంతరం గాంధీ హైట్స్ సమీపంలో నిలిపిన జేసీబీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనాలను అధికారులు వెనక్కి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇక అభి టిఫిన్ సెంటర్ వద్ద పార్కింగ్ సమస్య, డ్రైనేజీ పొంగిపొర్లడం వంటి అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. కొంతమంది అధికారులు అక్కడికి వెళ్లి ఉచితంగా అల్పాహారం స్వీకరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ పారదర్శకంగా, పక్షపాతం లేకుండా నిర్వహించాలని, అక్రమ వసూళ్లు లేదా అధికార దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారించి, తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు.


## వ్యవసాయం

# మార్కెట్ యార్డ్ కు కొత్త రూపు



జులై 10 నిర్భయవార్త,జిల్లా ప్రతినిధి:పటన్ చెరువు మార్కెట్ యార్డును తెలంగాణలోనే నెంబర్ వన్ మార్కెట్ గా తీర్చిదిద్దామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం నాడు అన్నారు. రూ.21 కోట్లతో 172 దుకాణాల నిర్మాణ పనులను పరిశీలించారు. మేకల మండి, చేపల మార్కెట్, స్లాట్టర్ హౌస్, ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మార్కెటును ఆధునికరిస్తామని అన్నారు.

# ఆశావాదం.. ఆయుష్షుకు బలం!



మనిషి ఎంతకాలం జీవిస్తాడో జన్యువులు, మంచి ఆహారం, వ్యాయామం మాత్రమే కాదు.. అతని మనస్తత్వం కూడా కొంతవరకు నిర్ణయిస్తుందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా ఆశతో జీవించడం, సమస్యలపై కాకుండా పరిష్కారాలపై దృష్టి పెట్టడం, రేపటి మీద నమ్మకంతో ముందుకు సాగడం వంటి ఆశావాద దృక్పథం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాదు.. జీవితకాలాన్ని కూడా పెంచగలదని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ అంశానికి హాలీవుడ్ నటుడు, డ్యాన్సర్ డిక్ వాన్ డైక్ జీవితం ఓ ఉదాహరణగా నిలుస్తోంది. 2025 డిసెంబర్ 13న ఆయన తన వందో పుట్టినరోజును జరుపుకున్నారు. ఆ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఆశావాదం, దీర్ఘాయుష్షు మధ్య ఉన్న సంబంధంపై మరోసారి చర్చకు దారితీశాయి.

### ఆశే ఆయుష్షు


'100 Rules for Living to 100' పేరుతో డిక్ వాన్ డైక్ తన వందో పుట్టినరోజు సందర్భంగా ఓ పుస్తకాన్ని ప్రచురించారు. 'నేను ఎప్పుడూ అసహనంగా, ఒత్తిడితో నిద్ర లేవలేదు' అని అందులో పేర్కొన్నారు. నిత్యం చురుకుగా ఉండడం, ఇష్టమైన పని చేస్తూ ఉండడం, జీవితాన్ని ఆనందంగా స్వీకరించడమే తన ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు కారణమని చెప్పారు. ఇవి వ్యక్తిగత అనుభవాలుగా అనిపించినా, శాస్త్రీయ అధ్యయనాలు కూడా వాటిని సమర్థిస్తున్నాయి. 2025లో 'ది కన్వర్సేషన్' వెబ్‌సైట్‌లో ఆరోగ్య శాస్త్రవేత్త జోలాంటా బర్క్ రాసిన వ్యాసంలో డిక్ వాన్ డైక్ వంటి ఆశావాదులు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఆమె 1930లో ప్రారంభమైన 'నన్ స్టడీ'ని ప్రస్తావించారు. నన్‌లుగా మారిన కొంతమంది మహిళలను వారి జీవితకథలు రాయమని కోరారు. ఆరు దశాబ్దాల తరువాత వాటిని విశ్లేషించగా, సానుకూల భావోద్వేగాలను ఎక్కువగా వ్యక్తం చేసిన వారు సగటున పదేళ్లు ఎక్కువ కాలం జీవించినట్లు పరిశోధకులు గుర్తించారు.

### పరిశోధనల సాక్ష్యం

ఆశావాదం అంటే కేవలం సానుకూలంగా ఆలోచించడం మాత్రమే కాదు. జీవితంలో సంతృప్తిని అనుభవించడం కూడా. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన మానవాభివృద్ధి అధ్యయనాల్లో ఒకటి 1938 నుంచి కొనసాగుతోంది. దాదాపు తొమ్మిది దశాబ్దాలుగా సాగుతున్న ఈ అధ్యయనంలో వందలాది పరిశోధనా పత్రాలు, ప్రశ్నావళులు, వైద్య పరీక్షలు, ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు. సంతోషకరమైన సంబంధాలు, జీవితంపై సంతృప్తి, ఆశావహ దృక్పథం ఉన్నవారు వృద్ధాప్యంలో మెరుగైన ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. 2019లో యునైటెడ్ కింగ్‌డమ్‌లో నిర్వహించిన మరో అధ్యయనం కూడా ఇదే విషయాన్ని బలపరిచింది. ఆశావాద దృక్పథం కలిగినవారికి సగటున 15 శాతం ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. రెండు పెద్ద జనాభా సమూహాలపై నిర్వహించిన ఈ అధ్యయనంలో అధిక ఆశావాదం కలిగిన వారికి 'అసాధారణ దీర్ఘాయువు' (85 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం జీవించడం) సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తేలింది.

### సంబంధాలే సంపద

యుక్తవయసులో స్నేహితులు, కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలు పెంచుకున్న వారు 80 ఏళ్ల వయసులోనూ మెరుగైన ఆరోగ్యంతో జీవిస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. వారికి వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉండటమే కాకుండా, అనారోగ్యాల నుంచి త్వరగా కోలుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని గుర్తించారు. దీనికి ఖచ్చితమైన కారణాన్ని ఇంకా నిర్ధారించలేదు. అయితే మంచి సామాజిక సంబంధాలు రోజువారీ ఒత్తిడి, ఆందోళనల ప్రభావాన్ని తగ్గిస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 90 ఏళ్ల వయసును చేరుకోవడంలో దాదాపు 30 శాతం వరకు జన్యుపరమైన అంశాలు, 70 శాతం వరకు జీవనశైలి ప్రభావం చూపుతుందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగిన నిద్రతో పాటు ఆశావహ దృక్పథం కూడా ఇందులో భాగమే. ఈ దృక్పథం అలవడడంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆప్తుల ప్రోత్సాహం ఉపయోగపడుతుంది. అలాగే జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ఉండటం కూడా ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి దోహదపడుతుందని అమెరికా అధ్యయనాలు సూచిస్తున్నాయి. 50 ఏళ్లు దాటిన తరువాత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న చాలామందికి అర్థవంతమైన జీవిత లక్ష్యాలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.



వాన్ డైక్

నూరేళ్ల ఆయుష్షుకు ఎవరూ హామీ ఇవ్వలేరు. అలాగే ఆశావాద దృక్పథమే ఒక్కటే దీర్ఘాయుష్షుకు కారణమని కూడా చెప్పలేం. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి సామాజిక సంబంధాలు, జీవితంపై సంతృప్తి, ఆశావహ దృక్పథం కలిసి దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించే అవకాశాలను పెంచుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే శరీరాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో, మనసునూ అంతే ఆరోగ్యంగా ఉంచుకోవాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

## మిక్సీ జార్ మూత ఇలా టైట్ చేయండి..

వంటగదిలో ప్రతిరోజూ ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మిక్సర్ గ్రైండర్ (మిక్సీ) ఒకటి. మసాలాలు నూరాలన్నా, చట్నీలు చేయాలన్నా, జ్యూస్‌లు పట్టుకోవాలన్నా మిక్సీ ఉండాల్సిందే. అయితే, తరచూ మిక్సీ జార్ మూత లూజ్ అయిపోతుంటుంది. దీంతో మిక్సీ ఆన్ చేయగానే లోపల ఉన్న పదార్థాలు బయటకు చిమ్మి ఇల్లంతా గందరగోళం అవుతుంది. అలాంటప్పుడు మిక్సీ తిప్పినంతసేపూ మూతను చేత్తో గట్టిగా పట్టుకోవాల్సి వస్తుంది. అలా కాకుండా, మూతను ఇలా టైట్ చేసుకోవచ్చు.

* మిక్సీ జార్ మూత లూజ్ అవ్వడానికి ప్రధాన కారణం దానికి ఉండే రబ్బర్ గ్యాస్కెట్ (రబ్బర్ రింగ్) సాగిపోవడమే. దీన్ని ఫిక్స్ చేయడానికి ముందుగా మూతకున్న రబ్బర్‌ను విడిగా తీసి, బాగా మరుగుతున్న వేడి నీళ్లలో కాసేపు వేయాలి. ఆ వెంటనే దానిని తీసి, ఐస్ ముక్కలు ఉన్న చల్లటి నీళ్లలో 5 నుంచి 10 నిమిషాల పాటు ఉంచాలి. ఉష్ణోగ్రతలో వచ్చే ఈ హఠాత్తు మార్పు వల్ల సాగిపోయిన రబ్బర్ తిరిగి ముడుచుకుని తన పాత సైజుకు వచ్చేస్తుంది. దీంతో మూత జార్‌కు పక్కాగా ఫిట్ అవుతుంది.

* మిక్సీ జార్ పైభాగంలో (మూత పెట్టే చోట) ఒకటి లేదా రెండు లావుపాటి రబ్బర్ బ్యాండ్‌లను గట్టిగా చుట్టేయాలి. ఆ తర్వాత మూత పెట్టాలి. ఈ రబ్బర్ బ్యాండ్‌లు అదనపు గ్రిప్‌ను ఇస్తాయి. దీనివల్ల మిక్సీ ఎంత స్పీడ్‌గా తిరిగినా మూత అస్సలు కదలదు. సమయం తక్కువగా ఉండి అర్జంట్‌గా మిక్సీ పట్టుకోవాల్సిన సమయంలో ఈ ట్రిక్ బాగా పనిచేస్తుంది.

* జార్ మూతకున్న రబ్బర్ రింగ్‌ను బయటకు తీయాలి. ఇప్పుడు ఆ మూతకు రబ్బర్ కూర్చునే గాడిలో లావుపాటి కాటన్ దారం లేదా సెల్లో టేప్‌ను రెండు మూడు రౌండ్లు చుట్టాలి. ఆ తర్వాత దానిపై మళ్లీ రబ్బర్ రింగ్‌ను ఎప్పటిలాగే ఫిట్ చేయాలి. ఇలా చేయడం వల్ల రబ్బర్ కొద్దిగా బయటకు వచ్చి జార్‌పై మూత చాలా గట్టిగా, గ్రిప్‌గా కూర్చుంటుంది.



## బాదంపప్పును రోజూ తినవచ్చా..

## దీన్ని ఎవరు తినాలి, ఎవరు తినవద్దు, ఎంత మోతాదులో తినాలి..

బాదంపప్పు భారతీయ ఇళ్లలో తరతరాలుగా ఉపయోగిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో ఒకటి. పరీక్షల సమయంలో పిల్లలకు బాదం పెట్టడం, గాజర్ హల్వా వంటి స్వీట్లలో కలపడం, టిఫిన్ బాక్స్‌లో ఇవ్వడం వంటి అలవాట్లు చాలా కాలంగా ఉన్నాయి. ప్రస్తుతం అవిసెగింజలు, గుమ్మడి విత్తనాలు, వాల్‌నట్స్, మకాడామియా నట్స్ వంటి ఇతర నట్స్, సీడ్స్ ప్రాచుర్యం పొందుతున్నప్పటికీ, బాదం ఇప్పటికీ అత్యంత పోషకవిలువలు కలిగిన ఆహారాల్లో ఒకటిగా నిపుణులు చెబుతున్నారు. అయితే బాదాన్ని ఎంత మోతాదులో తినాలి? ఎవరికి ప్రయోజనం? ఎవరెవరు జాగ్రత్తగా ఉండాలి? వంటి సందేహాలకు పోషకాహార నిపుణులు సమాధానాలు ఇచ్చారు. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, పాలీఫెనాల్స్ వంటి అనేక కీలక పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి, రక్తంలో చక్కెర నియంత్రణకు, ఆకలిని నియంత్రించడానికి, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి.



**ఎంత తినాలి..** రోజుకు ఎంత బాదం తినాలనే విషయం వయసు, శారీరక శ్రమ, శరీరానికి అవసరమైన శక్తి, ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా రోజుకు 28 నుంచి 42 గ్రాముల వరకు, అంటే సుమారు 23 నుంచి 35 బాదంపప్పులు తీసుకోవడం ఆరోగ్యానికి ప్రయోజనకరమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ మోతాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు రక్తంలో చక్కెర నియంత్రణకు కూడా సహాయపడుతుంది. బాదం తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని పెద్దలు చెప్పే మాటకు కూడా శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. బాదంలో ఉండే విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన అసంతృప్త కొవ్వులు, ప్రోటీన్, మెగ్నీషియం, పాలీఫెనాల్స్ మెదడు కణాలను ఆక్సిడేటివ్ నష్టం నుంచి కాపాడటంలో, నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రీడయాబెటిస్ ఉన్నవారు క్రమం తప్పకుండా బాదం తీసుకున్నప్పుడు జ్ఞాపకశక్తి, కొన్ని మేధో సామర్థ్యాల్లో మెరుగుదల కనిపించినట్లు వెల్లడైంది.

**వీరు దూరంగా ఉంటే మంచిది..** అయితే ప్రతి ఒక్కరూ బాదం అధికంగా తీసుకోవడం మంచిది కాదు. మూత్రపిండాల తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ పొటాషియం లేదా ఫాస్ఫరస్ పరిమితం చేయాలని సూచించినవారు వైద్యుల సలహాతోనే బాదం తీసుకోవాలి. అలాగే బరువు తగ్గేందుకు తక్కువ కేలరీల ఆహారం తీసుకునేవారు కూడా మోతాదును నియంత్రించాలి. చెట్టు గింజలకు అలెర్జీ ఉన్నవారు బాదాన్ని పూర్తిగా దూరంగా ఉంచాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బాదం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ అధికంగా తీసుకుంటే సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. రోజువారీ మొత్తం కేలరీలను తగ్గించకుండా ఎక్కువ మోతాదులో బాదం తింటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే ఒక్కసారిగా ఎక్కువ బాదం తినడం ప్రారంభిస్తే ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు ఉబ్బరం, జీర్ణకోశ అసౌకర్యం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల బాదం మోతాదును క్రమంగా పెంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## జ్వరం వచ్చినప్పుడు ఆకలి ఎందుకు తగ్గిపోతుంది?

జ్వరం అనేది సాధారణంగా వైరస్‌లు లేదా బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌కు శరీరం ఇచ్చే సహజ ప్రతిస్పందన. శరీరంలోకి సూక్ష్మక్రిములు ప్రవేశించినప్పుడు వాటితో పోరాడేందుకు రోగనిరోధక వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో శరీర ఉష్ణోగ్రత పెరిగి జ్వరం వస్తుంది. అదే సమయంలో తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసటతో పాటు ఆకలి కూడా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు.




**సైటోకైన్లు ఆకలిని తగ్గిస్తాయి**

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఇన్ఫెక్షన్‌తో పోరాడే సమయంలో శరీరం సైటోకైన్లు అనే రసాయనాలను విడుదల చేస్తుంది. ఇవి మెదడులో ఆకలిని నియంత్రించే భాగంపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆకలి తగ్గిపోతుంది. ఇలా చేయడం ద్వారా శరీరం జీర్ణక్రియపై శక్తిని ఖర్చు చేయకుండా, ఇన్ఫెక్షన్‌తో పోరాడేందుకు ఎక్కువ శక్తిని వినియోగిస్తుంది.

**రుచి, వాసన తగ్గినా ఆకలి తగ్గుతుంది**

కొన్ని వైరల్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల సమయంలో రుచి, వాసన గ్రహించే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. దీంతో ఆహారం రుచిగా అనిపించదు. అంతేకాకుండా అలసట, వికారం, గొంతునొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కూడా ఆహారం తినాలనే ఆసక్తిని తగ్గిస్తాయి.

**ఆకలి లేకపోయినా ఆహారం తీసుకోవాలి**

జ్వరం వచ్చినప్పుడు ఆకలి తగ్గడం సహజమే అయినప్పటికీ, పూర్తిగా ఆహారం మానేయడం మంచిది కాదు. శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడేందుకు ఎక్కువ శక్తి, పోషకాలు అవసరం అవుతాయి. ఎక్కువసేపు తినకుండా ఉంటే బలహీనత పెరిగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుంది. అందుకే ఒకేసారి ఎక్కువ తినడం కాకుండా, తక్కువ మోతాదులో పలుమార్లు తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.


**జ్వరం వచ్చినప్పుడు ఏమి తినాలి?**

పెసరపప్పుతో చేసిన కిచిడీ గంజి లేదా ఓట్స్‌వేడి వేడి కూరగాయల సూప్
కొబ్బరి నీరుతగినంత నీరు, ఓఆర్ఎస్
అరటిపండు, యాపిల్, బొప్పాయి వంటి సులభంగా జీర్ణమయ్యే పండ్లు
గొంతునొప్పి లేకపోతే, వైద్యుడి సలహా మేరకు పెరుగు


# సినిమా సిత్రం

## ఆ రెండు భాగాలను మించిన కష్టంతో రాజమౌళి!

పరిమితమైన స్థలంలో భారీ కెమెరా సెటప్‌లను అమర్చడం, వెలుతురును కంట్రోల్ చేయడం, పర్యాటకుల రద్దీని తట్టుకుని షూటింగ్ జరపడం వంటివి సాధారణ విషయం కాదు. భారతీయ చలనచిత్ర చరిత్రను మలుపు తిప్పిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తాజాగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం -వారణాసి- వేదికగా తన మేకింగ్ మ్యాజిక్‌ను ప్రదర్శించడానికి సిద్ధమవుతున్నారు. -బాహుబలి- వంటి భారీ చిత్రాల కోసం ఎంతగా శ్రమించారో? అంతకు మించిన కష్టాన్ని వారణాసి షూటింగ్ కోసం పడుతున్నారని తెలుస్తోంది. సాధారణంగా రాజమౌళి సినిమాలు అనగానే భారీ సెట్లు, వందల కోట్ల బడ్జెట్ గుర్తుకొస్తాయి. కానీ -వారణాసి-లో జరుగుతున్న షూటింగ్ అందుకు భిన్నంగా, సహజసిద్ధమైన లొకేషన్లలో అత్యంత క్లిష్టమైన సవాళ్లతో సాగుతోంది. అవసరం మేర వారణాసి సెట్లు వేసి కొంత షూటింగ్ చేసినా? రియల్ లొకేషన్స్ లో చేసిన సీన్స్ వేరే లెవల్లో ఉంటాయి. -వారణాసి-లోని గంగా తీరం, పురాతన కట్టడాలు , జనసమ్మర్థం ఎక్కువగా ఉండే వీధుల్లో షూటింగ్ చేయడం ఏ దర్శకుడికైనా పెద్ద పరీక్ష. భారీ సెట్లు నిర్మించే అవకాశం లేని ప్రాంతంలో ఉన్న వాతావరణాన్ని కథకు తగ్గట్టుగా మలచుకోవడం రాజమౌళికి పెద్ద సవాలుగా మారింది. -బాహుబలి-లో సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్యాలను సృష్టిం చడం ఒక ఎత్తు అయితే? ప్రకృతిని , సహజ సౌందర్యాన్ని కథాంశంతో మేళవించడం మరో ఎత్తు. అందుకే ఈ చిత్రం కోసం ఆయన ఎంతో శ్రద్ధతో ప్రణాళికలు రచిస్తున్నారు. వాస్తవానికి వారణాసిలో షూటింగ్ చేయడం అంటే సాంకేతికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవడమే. పరిమితమైన స్థలంలో భారీ కెమెరా సెటప్‌లను అమర్చడం, వెలుతురును కంట్రోల్ చేయడం, పర్యాటకుల రద్దీని తట్టుకుని షూటింగ్ జరపడం వంటివి సాధారణ విషయం కాదు. కానీ రాజమౌళి పట్టుదలతో ఈ సవాళ్లను అధిగమిస్తున్నారు. ఒక్కో సన్నివేశాన్ని ఆశించిన స్థాయిలో చిత్రీకరించడానికి ఆయన పడుతున్న తపన, కెరీర్‌లో ఇప్పటివరకు చూడని డెడికేషన్ కు నిదర్శనమని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం రాజమౌళి అనుసరిస్తున్న మేకింగ్ శైలి పూర్తిగా భిన్నంగా ఉందని సమాచారం. -బాహుబలి- లాంటి పీరియాడిక్ డ్రామాలో సెట్లు ప్రాణం పోస్తే ఈ చిత్రంలో వారణాసి నగరమే ఒక పాత్రలా కనిపిస్తుందిట. నగరంలోని వైబ్రేషన్స్‌ను, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ప్రతి ఫ్రేమ్‌ను రాజమౌళి తీర్చిదిద్దుతున్నారు. భారీ గ్రాఫిక్స్ పైన కాకుండా సహజత్వాన్ని పండించే అంశాలపైనే రాజమౌళి ఎక్కువ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇది రాజమౌళిలోని వైవిధ్యమైన దర్శకుడిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేస్తుంది.



## మోక్షజ్ఞ కోసం రంగంలోకి సందీప్ వంగ!



తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్టుకు మరింత పదును పెట్టేందుకు -యానిమల్- ఫేమ్ సందీప్ రెడ్డి వంగ పేరు బలంగా వినిపిస్తోంది. నందమూరి వారసుడు మోక్షజ్ఞ తేజ వెండితెర అరంగేట్రం కోసం నందమూరి అభిమానులు ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్నారు. బాలకృష్ణ తనయుడిగా ఆయన ఎంట్రీ ఎలా ఉండబోతుందనేది? టాలీవుడ్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్కే. గతంలో ప్రశాంత్ వర్మ వంటి దర్శకులతో ప్రాజెక్టులు చర్చల్లోకి వచ్చి నిలిచిపోవడం అభిమానులను నిరాశపరిచినప్పటికీ ఇప్పుడు కథలో కొత్త మలుపులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. బాలకృష్ణ స్వయంగా కథను పర్యవేక్షిస్తూ కొడుకు లాంచ్ కోసం అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఇండస్ట్రీ వర్గాల టాక్. కాజల్ ఊహించని ట్విస్టు! తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్టుకు మరింత పదును పెట్టేందుకు -యానిమల్- ఫేమ్ సందీప్ రెడ్డి వంగ పేరు బలంగా వినిపిస్తోంది. బాలయ్య రాసుకున్న కథాంశానికి సందీప్ వంగ తనదైన శైలిలో మార్పులు చేస్తున్నారని, ముఖ్యంగా కథనం పాత్రల చిత్రీకరణలో వంగ ప్రత్యేకమైన ముద్ర ఉండేలా ప్లాన్ చేస్తున్నారని సన్నిహితులు చెబుతున్నారు. సందీప్ వంగ తన సినిమాల్లో ఎమోషన్స్‌ని, ఇంటెన్సిటీని ఎలా చూపిస్తారో ? తెలిసిందే. అదే స్థాయిలో మోక్షజ్ఞ డెబ్యూని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందట. వాస్తవానికి ఒక పెద్ద స్టార్ వారసుడి ఎంట్రీ అంటే ప్రేక్షకుల అంచనాలు ఆకాశాన్నంటుతాయి. ఆ అంచనాలు అందుకోవాలంటే? కథ ఒక్కటే సరిపోదు. దానిని ఎలివేట్ చేసే స్క్రీన్‌ప్లే కీలకం. అందుకే బాలకృష్ణ తన సొంత కథకు సందీప్ వంగ వంటి క్రియేటివ్ మేకర్ ఇన్పుట్స్ తీసుకోవడం అనేది తెలివైన వ్యూహంగా కనిపిస్తోంది. వంగ అందించే కరెక్షన్స్ కథను కొత్త పుంతలు తొక్కించే అవకాశం ఉంది. దీనివల్ల సినిమాకు మాస్ అప్పీల్‌తో పాటు క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు తోడవుతాయి. సందీప్ వంగ లాంటి దర్శకుడు కథా చర్చల్లో పాల్గొనడం వల్ల ఆ ప్రాజెక్టుకు పాన్-ఇండియా రేంజ్ క్రేజ్ వస్తుందనడంలో సందేహం లేదు. నందమూరి అభిమానులు కోరుకుంటున్నట్లుగా ఒక పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చేందుకు బాలయ్య టీమ్ ప్రతీ అడుగు చాలా పక్కాగా వేస్తోంది. ఈ మార్పులు సినిమా నాణ్యతను పెంచడమే కాకుండా మోక్షజ్ఞ తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకోవడానికి దోహదపడతాయి. సాధారణ లాంచింగ్ సినిమాలా కాకుండా? ఒక కల్ట్ క్లాసిక్‌గా ఈ చిత్రాన్ని మలచాలనేదే మేకర్స్ తాపత్రయం కనిపిస్తోంది. సందీప్ వంగ స్టైలిష్ మేకింగ్ ..నందమూరి వారసత్వం కలిస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి నందమూరి అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు త్వరలోనే తెరపడనుందని తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఎదురు చూడాల్సిందే.

## నాలుగేళ్లు ఇంజనీరింగ్ ఎందుకు చదవాలి?



ఇంట్రెస్టింగ్ బయోపిక్! ప్రమోషన్లలో భాగంగా మాధవన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసారు.భారతీయ చలనచిత్ర పరిశ్రమలో బయోపిక్‌లకు, వైవిధ్యమైన పాత్రలు- కథాంశాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే జాతీయ ఉత్తమ నటుడు ఆర్. మాధవన్ మరో అద్భుతమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. భారతీయ అగ్రశ్రేణి ఆవిష్కర్త, ప్రముఖ సైంటిస్ట్ జి.డి. నాయుడు జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ బయోపిక్ +ణచీ లో మాధవన్ లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రంపై ఇప్పటికే సినీ ప్రియుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొనగా..17 జూలై 2026 న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఐపీఓ ద్వారా 950 కోట్లు కొల్లగొట్టే ప్లాన్‌లో స్టార్ హీరో ప్రమోషన్లలో భాగంగా మాధవన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసారు. ఈ జనరేషన్‌కు అసలు జీడీ నాయుడు లాంటి గొప్ప విజనరీ కథను ఎందుకు పరిచయం చేయాలో.. ఈ ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా ఎలాంటి ఇంపాక్ట్ చూపించబోతుందో ఆయన ఎంతో వివరంగా తెలిపారు. జి.డి. నాయుడు కేవలం ఒక శాస్త్రవేత్త లేదా ఆవిష్కర్త మాత్రమే కాదని.. ఆయన కాలం కంటే ఎంతో ముందున్న ఒక అద్భుతమైన దార్శనికుడు అని మాధవన్ ఈ సందర్భంగా కొనియాడారు. జీడీ నాయుడు బహుముఖ ప్రజ్ఞను గుర్తుచేస్తూ.. --ఆయన ఒక గొప్ప పరోపకారి, వృక్షశాస్త్రజ్ఞుడు, పత్తి సాగు చేసిన వ్యవసాయ నిపుణుడు. వందేళ్ల క్రితమే ఆయన మహిళా విద్య గురించి.. దేశ స్వాతంత్ర్యం గురించి ఎంతో ఆరాటపడ్డారు. ఆ కాలంలో తమిళ ప్రజల ప్రగతి కోసం ఆయన చేయాలనుకున్న మంచి పనులను..ఆలోచనలను మనం వందేళ్ల తర్వాత ఇప్పుడు అమలు చేస్తున్నాం. అందుకే ఇంతటి మహోన్నతమైన వ్యక్తి బయోపిక్‌లో భాగం కావాలని నేను బలంగా అనుకున్నాను-- అని మాధవన్ తన ఇన్‌స్పిరేషన్‌ను షేర్ చేసారు. నేటి విద్యావ్యవస్థకు, యువతకు జీడీ నాయుడు ఆలోచనలు ఎంతో అవసరమని చెప్తూ.. ఆయన ఆ కాలంలోనే ప్రాక్టికల్ మైండ్‌సెట్‌తో విద్యావిధానాన్ని ప్రశ్నించారని మాధవన్ గుర్తుచేశారు. --నాలుగేళ్లు ఇంజనీరింగ్ ఎందుకు చదవాలి? పాలిటెక్నిక్‌లో వచ్చే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను రెండేళ్లలోనే నేర్చుకోవచ్చు కదా అని ఆయన ఆనాడే ప్రశ్నించారు. ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వచ్చాక, మనం ప్రతిదీ బట్టీపట్టి నేర్చుకోవాల్సిన అవసరం లేదు... ప్రాక్టికల్‌గా ఏది అవసరమో అది నేర్చుకుంటే చాలని మనకు అర్థమవుతోంది. ఆయనకు అవార్డులు, రత్నాలు రావడం పక్కన పెడితే.. కనీసం ఆయన గురించి ఈ సమాజానికి తెలియడం చాలా ముఖ్యం-- అని వ్యాఖ్యానించారు. యువతకు కేవలం ఒక చిన్న స్పార్క్ (స్ఫూర్తి) ఇస్తే చాలు.. వారే రీసెర్చ్ చేసి విషయాలు తెలుసుకుంటారని మాధవన్ ధీమా వ్యక్తపరిచారు. కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించిన ఈ ఇంట్రెస్టింగ్ బయోపిక్ జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇటీవల కోవై (కోయంబత్తూర్)లో ఒక ఫ్లైఓవర్‌కు జీడీ నాయుడు పేరు పెట్టడం ద్వారా ఆయనకు దక్కాల్సిన గుర్తింపునకు పునాది పడిందని..ఈ చిత్రం విడుదలయ్యాక భారతదేశం అంతా ఆయన గురించి తెలుసుకుని.. రేపు దేశంలోని స్కూల్ సిలబస్‌లో ఆయన కథను చేర్చినప్పుడే ఈ సినిమా నిజమైన విజయం సాధించినట్లవుతుందని మాధవన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అఖిల్ కంబ్యాక్.. భాగ్యశ్రీ ఫస్ట్ హిట్.. 'లెనిన్' రిజల్ట్!



"లెనిన్". యంగ్ హీరో అఖిల్ అక్కినేని హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ విలేజ్ డ్రామా నేడు గ్రాండ్ గా విడుదల అయ్యింది. అయితే ఈ సినిమా రిజల్ట్ మాత్రం అఖిల్ తో పాటు భాగ్యశ్రీ కి కూడా ఎంతో కీలకం అని చెప్పాలి.ఏజెంట్ సినిమా తర్వాత అఖిల్ నుంచి చాలా ఏళ్ళ తర్వాత వస్తున్న సినిమా ఇది. ఏజెంట్ ఫ్లాప్ కావడం, అక్కడ నుంచి గ్యాప్ రావడంతో అభిమానులు తన కంబ్యాక్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక భాగ్యశ్రీ పరిస్థితి ఇంకొంచెం కఠినం అని చెప్పాలి. ఆమె టాలీవుడ్ లో కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు మాత్రం గుర్తింపు బాగానే వచ్చింది కానీ కావాల్సిన హిట్ మాత్రం దొరకలేదు. సో లెనిన్ అనేది ఇప్పుడు ఇద్దరికీ కీలకం. మొత్తానికి ఆ రోజు రానే వచ్చింది. సో లెనిన్ వారికి లెనిన్ కలిసి వస్తుందో లేదో చూడాల్సిందే.

## ఓటీటీలో కూడా దుమ్ము లేపుతున్న 'పెద్ది' గాడి బ్యాటింగ్!




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన అవైటెడ్ సినిమానే పెద్ది. మంచి ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్స్ లో రాణించింది. అలా బిగ్ స్క్రీన్స్ నుంచి నిన్ననే ఓటీటీలో విడుదల అయ్యిన ఈ సినిమా ఇక్కడ కూడా సాలిడ్ రెస్పాన్స్ తో అదరగొడుతుంది. దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో సౌత్ భాషల్లో అందుబాటులోకి వచ్చిన ఈ సినిమా నిన్న వస్తే ఇవాల్టికి ఇండియా వైడ్ గా నంబర్1 స్థానంలో ట్రెండ్ అవుతున్న సినిమాగా నిలిచింది. దీనితో ఇక్కడ కూడా పెద్ది గాడి ర్యాంపేజ్ మామూలుగా లేదని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాలో దివ్యేందు, జగపతి బాబు అలాగే శివ రాజ్ కుమార్ తదితరులు నటించారు. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహించారు.

## 'లెనిన్' ప్రమోషన్స్‌లో గ్లామర్ షో... భాగ్యశ్రీ హైలైట్!



ప్రముఖ డిజైనర్ భార్గవి కునమ్ డిజైన్ చేసిన ట్రెడిషనల్ లెహంగాలో భాగ్యశ్రీ బోర్సే లంగావోణి రాయల్ లుక్‌ను గుర్తుచేస్తోంది. టాలీవుడ్ క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన 'లెనిన్' రేపు (జూలై 10న) థియేటర్లలోకి వస్తున్న సందర్భంగా ఈ భామ అదిరిపోయే ఫోటోషూట్ షేర్ చేసింది. రాయల్ బ్లూ, పాస్టెల్ లైమ్-గ్రీన్ లెహంగా కాంబినేషన్‌లో వింటేజ్ సౌత్ ఇండియన్ లుక్‌తో మైండ్ బ్లాక్ చేస్తోంది. ఈ సినిమాలో తాను పోషించిన 'భారతి' క్యారెక్టర్ అందరి హృదయాల్లో నిలిచిపోతుందని చెప్తూ ప్రమోషన్స్‌లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఆ విశేషాలు చూద్దాం.. కనువిందు చేస్తున్న వింటేజ్ లుక్: ప్రముఖ డిజైనర్ భార్గవి కునమ్ డిజైన్ చేసిన ట్రెడిషనల్ లెహంగాలో భాగ్యశ్రీ బోర్సే లంగావోణి రాయల్ లుక్‌ను గుర్తుచేస్తోంది. లైమ్-గ్రీన్ కలర్ లంగా, దానికి మ్యాచ్ అవుతూ జరి ఎంబ్రాయిడరీ వర్క్ ఉన్న రాయల్ బ్లూ బ్లౌజ్ ధరించింది. చేతులకు వేసుకున్న బ్లూ అండ్ గోల్డ్ గాజులు, పెటల్స్ బై స్వాతి జ్యువెలరీ ఆమెకు పక్కా పల్లెటూరి అందాన్ని తెచ్చిపెట్టాయి. ఈ ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.అఖిల్ 'లెనిన్' పైనే భారీ ఆశలు: రేపు విడుదల కాబోతున్న 'లెనిన్' సినిమాపై అక్కినేని ఫ్యాన్స్ భారీ ఆశలు పెట్టుకున్నారు. అఖిల్ అక్కినేని కెరీర్‌కు ఈ సినిమా సక్సెస్ ఎంత ముఖ్యమో, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకి కూడా అంతే ముఖ్యం. ఇక కింగ్ నాగార్జున, నిర్మాత సూర్యదేవర నాగవంశీతో పాటు చిత్ర యూనిట్ అంతా సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని ఎంతో ధీమాగా ఉన్నారు. భాగ్యశ్రీ కు వెంటనే ఒక హిట్ అవసరం: టాలీవుడ్‌లోకి వచ్చినప్పటి నుంచి ఆమె పెద్ద ప్రాజెక్టులే చేస్తోంది. రవితేజతో 'మిస్టర్ బచ్చన్', విజయ్ దేవరకొండతో 'కింగ్‌డమ్', రామ్ పోతినేని సరసన 'ఆంధ్రా కింగ్ తాలూకా' వంటి క్రేజీ సినిమాలు చేసింది. అలాగే తమిళం నుంచి డబ్ అయిన 'కాంత'



సినిమాలోనూ ఆమే మెయిన్ లీడ్. అయితే దురదృష్టవశాత్తు ఇప్పటివరకు సరైన కమర్షియల్ సక్సెస్ పడలేదు. అందుకే ఈ 'లెనిన్' మూవీపై ఆమె ఎన్నో ఆశలు పెట్టుకుందిహిట్స్ లేకపోయినా భాగ్యశ్రీ క్రేజ్‌కు, అవకాశాలకు వచ్చిన ఢోకా ఏమీ లేదు. ప్రస్తుతం తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్ సరసన 'సియోన్' అనే ప్రతిష్టాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది కాకుండా టాలీవుడ్‌లో మరికొందరు స్టార్ హీరోల సినిమాలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇండస్ట్రీలో మరింత నిలదొక్కుకోవడానికి, రెమ్యూనరేషన్ పెరగడానికి ఈమెకు ఒక సాలిడ్ హిట్ చాలా అవసరం. స్టైల్, గ్లామర్, యాక్టింగ్ పరంగా భాగ్యశ్రీ బోర్సే ఎప్పుడూ బెస్ట్ ఇస్తూనే ఉంటుంది. 'లెనిన్' సినిమాలో 'భారతి'గా ఆమె పాత్ర ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. మరి రేపు రాబోతున్న ఈ సినిమా భాగ్యశ్రీ బోర్సే కెరీర్‌ను మలుపు తిప్పి, టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా మారుస్తుందో లేదో తెలియాలంటే కొన్ని గంటలు ఆగాల్సిందే.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197